● యాదాద్రిలో పవిత్రోత్సవాలకు శ్రీకారం



యాదాద్రిలోని బాలాలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా హోమం నిర్వహిస్తున్న అర్చకులు

20

epaper.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



20

యాదాద్రి
భువనగిరి

గురువారం ● 3 ఆగస్టు 2017

నిధులు నిల్... జడ్పీ డల్



గ్రామాల్లో అస్తవ్యస్త పారిశుధ్యం

వివరాలు 7లో...

- ఉత్సవ విగ్రహాలుగా ప్రజాప్రతినిధులు
- ప్రజా సమస్యలు పరిష్కరించలేని స్థితి
- గ్రామాల్లో కుంటుపడిన అభివృద్ధి
- అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం కరువు
- మొక్కుబడిగా కొనసాగుతున్న జిల్లా పరిషత్ సమావేశాలు
- నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

నిధులు లేకపోవడంతో జిల్లా పరిషత్ నీరసించిపోతోంది. దీంతో ప్రతి మూడు నెలలకు ఒకమారు జరిగే జిల్లాపరిషత్ సమావేశం మొక్కుబడైంది. పాలకవర్గం ఏర్పడి మూడున్నరేళ్లు దాటినా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు లేక ప్రజలకు చేరువ కాలేకపోయింది. జడ్పీటీసీ సభ్యులు వారి పరిధిలోని గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి. సర్పంచ్‌లకు ఉన్న గౌరవం కూడా దక్కడం లేదన్న భావన, నిధులు లేక అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామన్న ఆవేదనను వారు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల విభజనతో కేంద్రం నుంచి అధిక నిధులు వస్తాయని అంతా భావించినా కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల ఆధారంగానే కేటాయిస్తోంది. గత ఏడాది ఉమ్మడి నల్లగొండ జిల్లాకు దక్కేది రూ.3.5కోట్ల మేర ఉండగా, అవి కూడా నేటికీ విడుదల కాలేదు.



బతుకమ్మ చీరల పంపిణీకి

సన్నాహాలు

- ఎంగిలిపువ్వు నుంచి తొమ్మిది రోజుల పాటు పంపిణీ
- చీరల నిల్వలకు గోదాముల గుర్తింపు
- పంపిణీకి గ్రామస్థాయి కమిటీలు
- జిల్లాలో 2.28 లక్షల కుటుంబాలకు లబ్ధి

6

డయాలతుస్





(భువనగిరి టౌన్)

జిల్లాలోని కిడ్నీ రోగుల కష్టాలను వైద్య ఆరోగ్యశాఖ మరింతగా పెంచింది. కిడ్నీ వ్యాధి చికిత్సలో అతి కీలకమైన డయాలసిస్ కష్టాలు కొంత మేర తీరనున్నాయని బాధితులు భావిస్తున్న తరుణంలో సదరు అధికారులు తీసుకున్న అనాలోచిత నిర్ణయం జిల్లా కిడ్నీ రోగ పీడితులకు శాపంగా మారింది. జిల్లా కేంద్రం భువనగిరిలోని ఏరియా ఆసుపత్రికి మంజూరైన డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సరైన భవన వసతి లేదు.. పైగా రాష్ట్ర రాజధాని హైద్రాబాద్ నగరం సమీపంలో ఉందని కారణాలు చూపుతూ మంజూరైన డయాలసిస్ కేంద్రాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖాధికారులు రద్దు చేశారు. ఈ మేరకు స్పందించాల్సిన జిల్లా అధికారగణం, ప్రజాప్రతినిధులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తుండటం బాధితులను మరింత బాధిస్తోంది.

8

- భువనగిరికి డయాలసిస్ కేంద్రాన్ని రద్దు చేసిన వైద్య, ఆరోగ్యశాఖ
- హైద్రాబాద్ దగ్గరగా ఉన్నందున రద్దు చేశామంటూ ముక్తాయింపు
- జిల్లాలో సుమారు 1000 మంది కిడ్నీ బాధితులు

ముందు పరిహారం..

పునరావాసమివ్వండి

- తర్వాతే రిజర్వాయర్ భూసేకరణ సర్వేపనులు
- అధికారులకు తేల్చిచెప్పిన బస్వాపూర్ ముంపు బాధితులు

గురుకుల విద్యార్థినులు శ్రీవిద్యను

ఆదర్శంగా తీసుకోవాలి

కలెక్టర్ అనితా రామచంద్రన్



20

సమపాళ్లలో... ఆరోగ్యం



ఈ కాలం పిల్లల్లో చాలా మంది అయితే బలహీనంగానో, లేదంటే లావుగానో కనిపిస్తున్నారు. ఈ రెండింటికీ మధ్య ఆరోగ్యంగా వుంటున్నవారు చాలా కొద్దిమంది మాత్రమే. సరైన పోషకాహారం లేకపోవడం వల్లే పిల్లల్లో వయస్సుకు తగిన ఎదుగుదల లోపిస్తున్నదనేది వైద్యుల వాదన. పిల్లలు ఏది కోరితే...అది కొనిచ్చేవారే సిటీలో అధికం. ఆటవస్తువుల సంగతేమో గానీ...తినడానికి వారు ఏమి అడిగినా కాదనకుండా తెచ్చిపెడతారు. అలా తీసుకునే ఆహారం పోషకాలతో నిండినది కాకపోవడంతోనే ఇబ్బందులు వస్తున్నాయి.

ఈ తరం పిల్లలు ఎక్కువగా చాక్లెట్లు, ఐస్‌క్రీములు, ఫాస్ట్ ఫుడ్స్ (పిజ్జాలు, బర్గర్‌లు, ఛాట్‌లు, నూడుల్స్)పైనే మక్కువ చూపిస్తున్నారు. పైగా ఇంట్లో చేసే ఆహారం అంటే ముఖం పక్కకు తిప్పేసుకుంటున్నారు. వారికి ఎంత నచ్చజెప్పినా రెండు ముద్దలకు మించి తినడం లేదు. ఈ కారణాలతో వారిలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి.

అబ్బాయిలైతే ఒబేసిటీతో లావుగా మారడం, అమ్మాయిలైతే సన్నగా, పొట్టిగా వుండిపోవడం జరుగుతోంది. స్వీట్లు ఎక్కువగా తినడం వల్ల కార్బోహైడ్రేట్ల శాతం ఎక్కువై ప్రోటీన్ల స్థానాన్ని కూడా అవి ఆక్రమిస్తున్నాయి. దానివల్ల ఒంట్లో నీరు చేరి ఒబేసిటీకి దారితీస్తోంది. ప్రోటీన్లతోపాటు కార్బోహైడ్రేట్లు కూడా లోపించిన వారు సన్నగా, పీలగా వుండిపోతారు. వీరికి తరచూ డయేరియా, వాంతులు అవుతుంటాయి. పిల్లలైనా, పెద్దలైనా శరీరానికి అన్ని రకాల పోషకాలు కావాలి. అందుల్లో ప్రోటీన్లు, కార్బోహైడ్రేట్లు, ఫ్యాట్ కంటెంట్, మినరల్స్, విటమిన్లు అన్నీ తగిన మోతాదుల్లో ఉండాలి.

వయసుకు తగ్గ బరువుపై శ్రద్ధ పెట్టాలి

పుట్టిన ప్రతి పాప ఐదు నెలల వయసు వచ్చేసరికి పుట్టినప్పటి బరువుకు రెట్టింపు బరువు కలిగి ఉండాలి. అలాగే ఏడాది వయసులో మూడింతల బరువు, ఏడాది తర్వాత బర్త్ వెయిట్‌కు నాలుగురెట్ల బరువు కలిగి వున్నప్పుడే ఆపాప సంపూర్ణ ఆరోగ్యాన్ని కలిగి ఉన్నట్లుగా నిర్ధారించవచ్చు. ఇప్పుడున్న పరిస్థితుల్లో పుట్టిన చాలా మంది పిల్లలు వయసుకు తగ్గ బరువు, ఎత్తును కలిగి ఉండడం లేదని, అందుకు తక్కువ ఆహారం లేదా అతిగా ఆహారం అందించడమేనంటున్నారు ఎన్ఐఎన్ శాస్త్రవేత్తలు. గర్భిణులుగా ఉన్న సమయంలో స్త్రీలు నాసియా (వాంతు)లతో బాధపడుతుంటారు. దాంతో సరిగా ఆహారాన్ని తీసుకోకపోవడంతో పుట్టే పిల్లలు తక్కువ బరువుంటారు. దీంతో బరువు పెరగాలనే ఉద్దేశంతో తల్లిదండ్రులు అధికంగా ఆహారాన్ని అందిస్తుంటారు. దీనివల్ల వారి శరీరానికి కావాల్సిన దానికంటే అధిక పోషకాలు అందడంతో వయస్సుకు మించిన బరువుతో ఊబకాయులుగా మారతారు. మరికొందరు తల్లిదండ్రులు అతి గారాబంతో వారికి అధిక కొవ్వు పదార్థాలు కలిగిన పిజ్జా, బర్గర్, కేక్, చిప్స్‌లాంటి జంక్ ఫుడ్ ఎక్కువగా తినిపించడం వల్ల ఊబకాయులుగా మారుతున్నట్లు నిన్ శాస్త్రవేత్తలు నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది.

ఇవి వద్దు.. : కార్బోహైడ్రేట్లు అధికంగా వుండే స్వీట్లు, ఐస్‌క్రీములు, ఫాస్ట్‌ఫుడ్ తీసుకోవడం వల్ల నోటిలో పళ్లు త్వరగా పాడైపోతాయి. ఒబేసిటీ వస్తుంది. త్వరగా అలసిపోతారు. ఫిజికల్ యాక్టివిటీ తగ్గిపోతుంది. ఊపిరితిత్తులు బలహీనంగా తయారవుతాయి. పిల్లలు ఆరోగ్యవంతులుగా ఎదగాలంటే... తృణధాన్యాలు, పప్పు దినుసులు, వెన్న, గుడ్లు, చేప, పాలు, పెరుగు, అయోడిన్ ఉప్పు, ఆకుకూరలు, పుల్లటి పండ్లు రెగ్యులర్‌గా తినిపించాలి.రోజుకు ఒక యాపిల్ తింటే ఆరోగ్యంగా అంటారు కానీ అంతకంటే తక్కువ ధరకు లభించే జామ, ఉసిరిని రోజూ తినిపిస్తే...అంతకంటే ఎక్కువ ఆరోగ్యంగా ఉంటారు. పిల్లలకు అన్ని రకాల కూరగాయలతో కిచిడి చేసి పెడితే...అద్భుతంగా ఉంటుంది.

ఎంత కావాలో.. అంతే తినాలి

పిల్లలు ఆరోగ్యంగా ఉండాలంటే వారికి అన్ని రకాల పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలు అవసరం. శరీరానికి వ్యాయామం కూడా ఎంతో ముఖ్యం. అయితే దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన మన భావిపౌరుల పరిస్థితి అలా లేదు. అనేక మంది పిల్లలు పోషకాహార లోపంతో బాధపడుతున్నారు. పిల్లలు సన్నగా ఉన్నా, అధిక బరువు ఉన్నా దానికి కారణం సమతుల ఆహార లోపమే. దీనిపై ఇటీవల జాతీయ పోషకాహార సంస్థ (నిన్) ఓ సర్వే నిర్వహించింది. పిల్లల సమతుల ఆహార లోపంతో బాధపడుతున్నారని గుర్తించి దానికో పరిష్కార మార్గం అన్వేషించింది. ఇందులో భాగంగా పాఠశాలల్లో ఊర్జా క్లబ్‌లను ఏర్పాటుచేయాలని సూచించింది. విద్యార్థులు ఎలాంటి ఆహారం తీసుకోవాలి, ఎప్పుడు తీసుకోవాలి, ఎలాంటి వ్యాయామం చేయాలి, ఆరోగ్యం విషయంలో ఏం జాగ్రత్తలు పాటించాలనే విషయాలను నిన్ శాస్త్రవేత్తలు ఈ క్లబ్ సభ్యులకు వివరిస్తారు. క్లబ్ సభ్యులు వీటిని పాటించడంతో పాటు తమ తోటివారు అచరించేలా చొరవ చూపుతారు. ఇంటి చుట్టుపక్కల జనానికి కూడా అవగాహన కలిగిస్తారు.

సమస్య ఎక్కడుందీ?

ఇప్పటి పిల్లలకు వ్యాయామం తగ్గిపోయింది. ఆటపాటలు అంతగా లేవు. స్కూలు, ట్యూషన్, టీవీ ఇదే వారి ప్రపంచం. తల్లిదండ్రులు కూడా పిల్లల మీద అతి గారాబంతో వాళ్లకు అవసరమైన ఆహారం కంటే అధికంగా ఇస్తున్నారు. అంటే అధిక కేలరీలు ఇచ్చేస్తున్నారు. దీంతో అనేక మంది పిల్లలు ఊబకాయంతో బాధపడుతున్నారు. దాంతో పాతికేళ్ల వయసులోనే ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారు. మధుమేహం, గుండె సంబంధమైన అనేక జబ్బుల బారిన పడుతున్నారని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. బార్కర్స్ హైపోసిస్ థియరీ ప్రకారం పిల్లలకు పోషక విలువలు కలిగిన మంచి ఆహారంతో పాటు, రోజుకు 45 నిమిషాల పాటు వ్యాయామం అవసరం. అలాగే ప్రతి పిల్లవానికి రోజుకు 350 కిలో కేలరీల శక్తిని అందించే ఆహార పదార్థాలు ఇవ్వాలి.

"మమ్మీ, మమ్మీ!! ఈ రోజు అన్నయ్య స్కూల్లో రన్నింగ్ రేస్ పెడితే...పరిగెత్తలేక మధ్యలో పడిపోయాడు మమ్మీ. చూడు...కాలికి ఎంత దెబ్బ తగిలిందో..!" అంటూ ఇంటికి రాగానే కంప్లయింట్ చేస్తుందో చిన్నారి.

"ఏం నాన్నా !? డైరీలో హోమ్ వర్క్ రాసుకోలేదు. టీచర్ ఏమీ ఇవ్వలేదా?" అంటూ బుజ్జిగాడిని అడుగుతుంది అమ్మ. "టీచర్ బోర్డు మీద రాశారు మమ్మీ. కానీ నాకు సరిగ్గా కనిపించలేదు. మసక మసకగా అనిపించింది. కరెక్ట్‌గా చూసి రాసుకుందామనే సరికి బెల్ అయిపోయింది." నసుగుతూ చెబుతాడో బుజ్జాయి.

...స్కూల్‌కు వెళ్లే పిల్లలున్న ఇంట్లో ఇలాంటివి మామూలే. అలాగని సాధారణ విషయాలుగా కొట్టిపడేస్తేనే ఇబ్బంది. అదే వద్దంటున్నారు సైకాలజిస్టులు, వైద్యులు. పైన చెప్పుకొన్న మూడు సమస్యలు రొటీన్‌గా జరిగేవే అయినప్పటికీ పోషకాహార లోపం వల్ల వచ్చే వ్యాధులకు అవి సంకేతాలని, త్వరగా మేల్కొనకపోతే...అవి తీవ్రమయ్యే ప్రమాదం ఉన్నదని వైద్యనిపుణులు హెచ్చరిస్తున్నారు.

విటమిన్ల ఆవశ్యకతే వేరు

విటమిన్-ఎ: చాలా అవసరం. ఇది లోపిస్తే రోగ నిరోధకశక్తి కొరవడుతుంది. కంటిచూపు మందగిస్తుంది. చర్మసంబంధ వ్యాధులు త్వరగా సోకుతాయి. ఇవిరాకుండా వుండాలంటే.. ఆకుకూరలు, పండ్లు బాగా తినాలి. పచ్చగా వుండి.. దోరపండుగా మారే అన్ని రకాల పండ్లు తీసుకోవచ్చు.

విటమిన్-బి : ఇది లేకుంటే..రక్తహీనత ఏర్పడుతుంది. బెరిబెరి (వ్యాధుల సమూహం) బెడద అధికమవుతుంది. రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. ఈ సమస్యను అధిగమించడానికి తృణధాన్యాలు, కాలేయం(లివర్), గుడ్లు, పాలు బాగా తీసుకోవాలి.

విటమిన్-సి : ఇది యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. రోగ నిరోధక శక్తిని వృద్ధి చేస్తుంది. రక్తం ఇమిడేటట్లు చూస్తుంది. పండ్లు, కూరగాయల్లో ఎక్కువగా వుంటుంది. ముఖ్యంగా జామ, టమాటా, ఉసిరి, బత్తాయి, నిమ్మ తదితరాల్లో ఇది పుష్కలంగా వుంటుంది.

విటమిన్-డి: ది ఎముకలు బలంగా వుండేందుకు దోహదపడుతుంది. కాల్షియమ్‌ను త్వరగా అబ్‌సార్బ్ చేసుకుంటుంది. సూర్యకిరణాల్లో ఇది ఎక్కువ. రోజూ కొద్దిసేపు ఎండలో ఆడుకుంటే చాలు. శరీరానికి అవసరమైన ప్రోటీన్లు అధికంగా పప్పుదినుసుల్లో ఉంటాయి. చిక్కుళ్లు, పాలు, గుడ్లు, చేపలు కూడా ప్రోటీన్లను అందిస్తాయి. ప్రోటీన్ల వల్ల కండరాలు రూపుదిద్దుకుంటాయి. రక్తం కావలసినంత తయారవుతుంది. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. తల వెంట్రుకలు బలంగా వుండి, చర్మం తేజోవంతంగా మారుతుంది.



అజామ్ కుటుంబాన్ని ఆదుకుంటాం: ఎమ్మెల్యే



అజామ్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎమ్మెల్యే వీరేశం

రామన్నపేట: సౌదీలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రామన్నపేటకు చెందిన షేక్ అజామ్ కుటుంబ సభ్యులను బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం పరామర్శించారు. ఈ సందర్భంగా సౌదీలో ఉన్న మృతుడి స్నేహితులతో ప్రమాదం జరిగిన తీరును అడిగి తెలుసుకున్నారు. తీవ్ర దుఃఖంలో ఉన్న అజామ్ తండ్రి షేక్ వలి, కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే ఓదార్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు ప్రభుత్వ పరంగా కృషి చేస్తానని తెలిపారు. ఈ విషయం ముఖ్యమంత్రి కేసీఆర్, ఎంపీ బూర నర్సయ్య గౌడ్‌లకు తెలియజేశామన్నారు. వారు మృతదేహాన్ని తరలించేందుకు కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు. షేక్ వలి కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు కృషి చేస్తానన్నారు. ఆయన వెంట జడ్పీటీసీ జినుకల వసంత ప్రభాకర్, ఎంపీపీ కక్కిరేణి ఎల్లమ్మ విజయ్‌కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ బందెళ్ల రాములు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగుల రాజిరెడ్డి, నాయకులు ఎండి నాసర్, గుత్తా నర్సిరెడ్డి, రామిని రమేష్, సాల్వేరు లింగం, బత్తుల కృష్ణ, షేక్ షబ్బీర్ తదితరులు ఉన్నారు.

జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



ఉత్తమ ఉపాధ్యాయుడు లక్ష్మీనారాయణను సన్మానిస్తున్న టీపీయూఎస్ నాయకులు

మోత్కూరు: జిల్లాస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు రాపోలు లక్ష్మీనారాయణను బుధవారం టీపీయూఎస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ రామచందర్‌రావు, మోత్కూరు ఉన్నత పాఠశాల బృందం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో టీపీయూఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు బందారపు దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు డి.కైలాసం, ఉపాధ్యాయులు సుభాషిణి, డి.నిజామ్ తదితరులు పాల్గొన్నారు.

కబేళాలకు తరలిస్తున్న ఆవుల పట్టివేత



కంటేనర్‌లో గోవులను తరలిస్తున్న దృశ్యం

వలిగొండ: కబేళాకు తరలిస్తున్న ఆవులను గో సంరక్షణ కార్యకర్తలు పట్టుకున్నారు. ఈ సంఘటన మండల కేంద్రంలో బుధవారం జరిగింది. వివరాల ప్రకారం.. ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం శ్రీకాకుళం నుంచి హైదరాబాద్‌లోని బహదూర్‌పూర్ కబేళాకు సుమారు 70ఆవులను తరలిస్తున్న టీఎస్ 12యుఏ 7812 భారీ కంటేనర్‌ను గో సంరక్షణ సమితి కార్యకర్తలు పట్టుకున్నారు. నార్కట్‌పల్లి మండలంలో హిందు వాహిని కార్యకర్తలు గోవుల వాహనాన్ని గుర్తించి స్థానిక కార్యకర్తలకు సమాచారం చేరవేశారు. కార్యకర్తలు ఎల్లమ్మ గుడి వద్ద ఆ వాహనాన్ని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. ఎస్ఐ డి. వెంకటేశ్వర్లు వాహనాన్ని పట్టుకొని పై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. పట్టుకున్న ఆవులను రాజపేటలోని గోశాలకు తరలించనున్నట్లు ఎస్ఐ తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దంతూరి సత్తయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు రాచకొండ కృష్ణ, హిందు వాహిని నాయకులు దంతూరి అరుణ్, మైసోళ్ల మత్స్యగిరి, బుంగమట్ల మహేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హిందూ వాహిని సభ్యులు మాట్లాడుతూ గోవులను కబేళాలకు తరలించవద్దని కోరారు.

చౌళ్లరామారంలో తల్లిపాల వారోత్సవాలు

అడ్డగూడూరు: అడ్డగూడూరు మండలం చౌళ్లరామారం అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేష్ఠమైనవని తల్లులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ ఆర్.నిరీక్షణ, కవిత, హెచ్ఎంలు రమణ, సుజాత, ఏఎన్ఎం లలిత తదితరులు పాల్గొన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 11 మందిపై కేసు

భువనగిరి క్రైం: డ్రంకెన్ డ్రైవ్‌లో పదకొండు మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా ట్రాఫిక్ పోలీసులు బుధవారం రాత్రి మండలంలోని రాయిగిరి గ్రామంలోని భూపాలపల్లి- హైద్రాబాద్ జాతీయ రహదారిపై తనిఖీలు నిర్వహించారు. ఈతనిఖీలో మూడు కార్లు, ఎనిమిది బైకులు సీజ్ చేసి పదకొండు మందిపై కేసు నమోదు చేసినట్లు ట్రాఫిక్ ఎస్ఐ నాగేశ్వరరావు తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్ఐలు లచ్చిరాం నాయక్, హన్మంత్ లాల్, సిబ్బంది పాల్గొన్నారు.

నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి

మోత్కూరు: హరితహారంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలని తహసీల్దార్ దశరథ అన్నారు. హరితహారంలో భాగంగా బుధవారం తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటి మాట్లాడారు. కార్యక్రమంలో వీఆర్వో శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జాగృతి గ్రామ కమిటీ ఎన్నిక

అడ్డగూడూరు: మండలంలోని ధర్మారం గ్రామంలో జాగృతి గ్రామ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మండల కన్వీనర్ ఎస్‌కె.జహంగీర్ బుధవారం విలేకరులకు తెలిపారు. గ్రామ కన్వీనర్‌గా మందుల లక్ష్మణ్, కోకన్వీనర్‌గా కన్నెబోయిన విజయ్‌కుమార్, యూత్ కన్వీనర్‌గా జాల సురేష్, విద్యార్థి కన్వీనర్‌గా చిప్పలపల్లి సోమేష్ ఎన్నికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సుంకరబోయిన రాములు, మందుల నర్సింహ, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

రేషన్ షాపుల్లో సరుకులన్నీ ఇవ్వాలి

అడ్డగూడూరు: రేషన్ దుకాణాల ద్వారా గతంలో పేదలకు పంపిణీ చేసిన సరుకులన్నింటినీ ఇవ్వాలని కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు పోలెపాక అబ్బులు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రేషన్ సరుకులపై సబ్సిడీ ఎత్తివేసి పేదలకు సరుకులు ఇవ్వకుండా ఒక్కొక్కటిగా దూరం చేస్తున్నాయన్నారు. రేషన్ దుకాణాలను నిర్వీర్యం చేయాలన్న ఉద్దేశంతోనే ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని విమర్శించారు.

సీఎం కేసీఆర్ ఫ్లెక్సీకి క్షీరాభిషేకం

ఆత్మకూరు(ఎం) : కాంట్రాక్ట్ ఉద్యోగులను విద్యుత్ సంస్థలో విలీనం చేయడాన్ని హర్షిస్తూ హెచ్-52యూనియన్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ వద్ద బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో కర్ణాకర్, మత్స్యగిరి, రాజు, సంతోష్, మహేష్, లింగం పాల్గొన్నారు.





భిక్షాటన చేస్తున్న ఆటో కార్మికులు

భిక్షాటనతో వినూత్న నిరసన

యాదాద్రి టౌన్ : ఆర్టీసీ బస్సులను కొండపైకి నిలివివేయాలని కోరుతూ ఆటో కార్మికులు బుధవారం పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం నుంచి కొండపై వరకు భిక్షాటన చేస్తూ వినూత్న రీతిలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆటో కార్మిక జేఏసీ నాయకులు మాట్లాడుతూ భిక్షాటన ద్వారా వచ్చిన విరాళాలతో స్థానిక ఎమ్మెల్యే ఇంటి ఎదుట గురువారం వంటావార్పు కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పెలిమెల్లి శ్రీధర్‌గౌడ్, ఆటో కార్మిక జేఏసి నాయకులు ర్యాకల రాజు, గుండు సాయిలు, గడ్డమీది దేవేందర్, ఎస్‌కె మన్సూర్ పాష, నర్సింహ, వల్లా అంజి, చారి, చాంద్, రవి, శివయ్య, కార్మికులు పాల్గొన్నారు. ఆటో కార్మికుల సమస్యలు తీరే వరకు వారి వెన్నంటే ఉంటానని టీడీపీ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు బండ్రు శోభారాణి అన్నారు.

కాశగూడెంలో నీళ్ల కోసం ధర్నా

రాజాపేట : మండలంలోని పాముకుంట మధిర గ్రామమైన కాశగూడెంలో నీళ్ల కోసం మహిళలు ఖాళీ బిందెలతో బుధవారం రోడ్డుపై ధర్నా చేపట్టారు. గ్రామంలో నాలుగు బోర్లు ఉండగా 24 గంటల విద్యుత్‌తో భూగర్భజలాలు అడుగంటి వట్టిపోయాయి. దీంతో పది రోజులుగా నీళ్లు రాక మహిళలు వ్యవసాయ బావులను ఆశ్రయిస్తున్నారు. అయినప్పటికీ సమస్య పరిష్కారం కాకపోవడంతో రోడ్డుపై ఖాళీ బిందెలతో ధర్నా చేపట్టారు. ఎంపీటీసీ వీరస్వామి సమస్య పరిష్కరించాలని అధికారులను కోరగా వారి హామీ మేరకు ధర్నా విరమించారు.

ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా స్వామి

ఆలేరు : ఆలేరు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా గుడ్ల స్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ సమావేశం నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా స్వామి ఎన్నిక కాగా, ఉపాధ్యక్షుడిగా కేవీ.ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా సూదగాని శ్రీహరి, సహాయ కార్యదర్శిగా గొట్టిపాముల సాయికృష్ణ, కల్చరల్ సెక్రటరీగా ఎం.వనంరాజు, క్రీడల కార్యదర్శిగా అనిల్, ప్రేమ్‌కుమార్, కోశాధికారిగా తుంగ హరికృష్ణ ఎన్నికయ్యారు. బార్ పూర్వ అధ్యక్షుడు జూకంటి రవీందర్, గొట్టిపాముల బాబురావు అధ్యక్షతన నిర్వహించిన కమిటీ ఎన్నికలో సభ్యులు సీస శ్రీనివాస్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయి పంటల పరిశీలన

మోటకొండూర్ : మండల కేంద్రంతో పాటు మధిర గ్రామమైన గిరిబోయినగూడెంలో పత్తి, వరి, కందుల పంటలను ఏవో సుబ్బురి సుజాత బుధవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై అవగాహన కల్పించి సూచనలు, సలహాలు అందించారు. కార్యక్రమంలో బాల్ద విఠల్, సిద్దులు, రానుగ నర్సింహారావు, గిరిబోయిన శ్రీరాములు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో పలువురి చేరిక

ఆత్మకూరు(ఎం) : మండలంలోని కొరటికల్ గ్రామానికి చెందిన 15మంది కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం హైదరాబాద్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి నివాసంలో టీఆర్ఎస్‌లో చేరారు. టీఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు భాషబోయిన ఉప్పలయ్య, కోల సత్తయ్య ఆధ్వర్యంలో వచ్చిన వారికి గులాబీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. టీఆర్ఎస్‌లో చేరిన వారిలో కందుల మల్లేశం, బూషి సాయిబాబు, జోగు భిక్షపతి, నల్ల మహేష్, బుర్ర యాదగిరి, నర్సింహ, దశరథ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో టీఆర్ఎస్వీ మండల ప్రధాన కార్యదర్శి చుంచు నాగరాజు, గ్రామశాఖ అధ్యక్షుడు కమ్మంపాటి స్వామి పాల్గొన్నారు.

వాటర్‌షెడ్ పనులు మార్చి నాటికి పూర్తిచేయాలి

● ప్రభుత్వ విప్ గొంగిడి సునీత



సమావేశంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీత

ఆత్మకూరు(ఎం) : వాటర్ షెడ్ నిధులతో మండలంలోని పలు గ్రామాల్లో చేపట్టిన పనులను మార్చి నాటికి పూర్తి చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోరారు. బుధవారం ఆమె వాటర్‌షెడ్ పథకంపై మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గతేడాది మండల కేంద్రంతో పాటు రహీంఖాన్‌పేట, కాప్రాయపల్లి, సింగారం, చందేపల్లి, దుర్సగానిపల్లి గ్రామాల్లో వాటర్‌షెడ్ నిధులతో చేపట్టిన పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మిగిలిన నిధులతో వచ్చే మార్చి నాటికి పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం మాట్లాడుతూ భూమిపై పడిన ప్రతి నీటి బొట్టును నిల్వ చేసుకోవడానికి ఊట కుంటలు, ఆనకట్టలు, చెరువుల నిర్మాణం, రాతి బండలు తొలగించడం, పాంపాండ్ లాంటి పనులు వాటర్‌షెడ్ నిధులతో చేపట్టవచ్చన్నారు. ఈ పనులతో కూలీలకు ఉపాధి కల్పించవచ్చని చెప్పారు. అన్ని శాఖల అనుసంధానంతో వాటర్‌షెడ్ నిధులు వినియోగించుకోవాలని కోరారు. వాటర్‌షెడ్ పనుల ద్వారా మహిళా సంఘాల సభ్యులకు జీవనోపాధి కల్పించి వారికి స్త్రీ నిధి ద్వారా డబ్బులు చెల్లించవచ్చన్నారు. భూగర్భ జలాలు పెంచాలన్న లక్ష్యంతో జిల్లాలో ఐదు మండలాల్లో వాటర్‌షెడ్ పనులు చేపట్టారని, అందులో విస్తీర్ణం ఎక్కువగా ఉన్న ఆత్మకూరు మండలాన్ని ఎంపిక చేశామన్నారు. వాటర్‌షెడ్ పథకానికి గ్రామ సర్పంచ్ ఛైర్మన్‌గా, ఐదుగురు మహిళా సభ్యులు, అందులో ఎస్సీ, ఎస్టీకి చెందిన వారు, ఆరుగురు రైతులతో కమిటీ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం గుండాల మండలానికి చెందిన 13 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులు అందించారు. అనంతరం హరితహారం కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ కె.భాగ్యశ్రీ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో డీఆర్‌డీవో వెంకట్రావ్, డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సురేష్‌చంద్ర, ఏపీడీలు శ్యామల, మాధవి, పీవో అలీ, ఎంపీపీ కె.భాగ్యశ్రీ, జడ్పీటీసీ జి.మల్లేశం, తహసీల్దార్ నర్సింహ, ఎంపీడీవో జి.అంబబాయి, ఏపీవో రమేష్, ఏపీఎం ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పేరుతో బలవంతం భూసేకరణ వద్దు

● సీపీఐ జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్



గందమల్ల గ్రామాన్ని సందర్శించిన సీపీఎం బృందం

తుర్కపల్లి : గందమల్ల రిజర్వాయర్ నిర్మాణం పేరుతో బలవంతంగా భూ సేకరణ చేయాలని చూస్తే రైతులకు మద్దతు ఇస్తామని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎండీ.జహంగీర్ అన్నారు. బుధవారం ఆయన మండలంలోని గందమల్ల రిజర్వాయర్ నిర్మాణంపై పార్టీ బృందంతో పర్యటించారు. 'ప్రాజెక్టు నిర్మాణం పేరుతో మా గ్రామం మా పంట పొలాలను తీసుకుంటే మా బతుకుదెరువు ఏమైపోతుంది' అని గ్రామస్థులు సీపీఎం బృందం ఎదుట ఆవేదన వ్యక్తంచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మూడు పంటల భూములను లాక్కొని ప్రజల జీవితాలను నాశనం చేయాలని చూస్తే ఊరుకోమని హెచ్చరించారు. రైతులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా గందమల్ల రిజర్వాయర్ సర్వే పనులు చేపట్టడమేంటని అధికారులను ప్రశ్నించారు. గందమల్ల చెరువును యథావిధిగా కొనసాగిస్తే సరిపోతుందని 9.8టీఎంసీల సామర్థ్యం గల రిజర్వాయర్‌ను నిర్మించడం సరికాదన్నారు. గ్రామ సభ ఏర్పాటు చేయకుండా ప్రజాభిప్రాయం సేకరించకుండా సర్వే పనులు చేపట్టడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ నర్సింహులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి లింగయ్య, నాయకులు సిల్వేరు దుర్గయ్య, స్వామి, ఎంపీటీసీ జూపల్లి లక్ష్మి, పరమేష్, ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

హాస్టళ్లు, కళాశాలల్లో సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు : మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, జూనియర్ కళాశాలల్లోని ప్రధాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మండల కమిటీల నాయకులు బుధవారం ఆలేరుకు వచ్చిన కలెక్టర్ అనితారామచంద్రన్‌కు వినతి పత్రం అందించారు. వినతిపత్రం అందించిన వారిలో నాయకులు అరవింద్, చెన్న రాజేష్, సాయిబాబా, రవి ఉన్నారు. ఎలబర్తు పర్వతా రోహకురాలు శ్రీవిద్యను ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ మండల కమిటీ పక్షాన అభినందిస్తూ శాలువాతో సన్మానించారు.

హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి



మొక్క నాటుతున్న ప్రభుత్వ విప్ సునీత



రాజపేటలో మొక్క నాటుతున్న అధికారులు

యాదాద్రి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అములు చేస్తున్న హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములై మొక్కలు నాటాలని ప్రభుత్వవిప్ గొంగి డి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని మల్లాపురం గ్రా మంలో బుధవారం ఆమె మెక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొక్కలను నాటడమే గాక వాటిని సరంక్షించాల్సిన అవసరముందన్నారు. ప్రతీ వ్య క్తి మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు దోహదపడాలన్నారు. అనంతరం మొక్కలను సంరక్షించాలని అధికారులు, కార్యకర్తలతో, స్థానికులతో కలిసి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో కలెక్టర్ అనితారామచంద్రన్, ఎంపీడీవో సాంబశివరావు, ఎంపీపీ గడ్డమీది స్వ ప్న, జడ్పీటీసీ కర్రె కమలమ్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజాపేట : హరితహారంలో భాగంగా మండలంలోని రఘునాథ్‌పూర్ మధిర గ్రామమైన పొట్టిమర్రిలో వివిధ శాఖల అధికారులు బుధవారం మొక్కలు నాటారు. ముందుగా విద్యార్థులతో ర్యాలీ తీసి మొక్కలను కాపాడుతామని ప్రతిజ్ఞ చేయించారు. అ నంతరం విద్యార్థులు, వివిధ శాఖల అధికారులు మొక్కలు నా టారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాంమ్మూర్తి, ఎంపీడీవో రేవత మ్మ, ఎస్ఐ బీసన్న, సర్పంచ్ నరేందర్, ఎంపీటీసీ రాములమ్మ, కార్యదర్శులు నర్సింహులు, లింగయ్య, పద్మ, ఇస్తారి, రామకృష్ణ పాల్గొన్నారు.

తుర్కపల్లి : హరితహారం కార్యక్రమంలో భాగంగా మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో రెవెన్యూ అధికారులు బుధవారం మొక్కలు నాటారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగలక్ష్మి,

గ్యాస్ సమాచారం

తుర్కపల్లి

తుర్కపల్లి వైష్ణవి ఇండియన్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్‌లో గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు వెంటనే గ్యాస్ సరఫరా చేస్తారు. కొత్తగా గ్యాస్‌కనెక్షన్లకు సెల్ నంబర్లు: 9912305419, 9550195232

కూరగాయల ధరలు

కిలో ధర

దోసకాయ28, సొరకాయ30, టమాట40, చిక్కుడు46, క్యాప్సికం46, మిర్చి(సన్న)48, మిర్చి(దొడ్డు)35, క్యారెట్48, క్యాబేజీ24, బెండ24, దొండ30, పొట్లకాయ30, చామగడ్డ30, బీర36, కాకర36, ఆలుగడ్డ16, వంకాయ24, బీట్‌రూట్25, గోకర30, బీన్స్40, ఉల్లిగడ్డలు తెల్లవి-18, ఎర్రవి-18.

(ఆలేరు)

సినిమాలు

యాదగిరిగుట్ట

లక్ష్మి - గౌతమ్‌నంద

అందుబాటులోకి ఆన్‌లైన్ సేవలు

భువనగిరి టౌన్ : మునిసిపాలిటీలో బుధవారం నుంచి ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. ఇక నుంచి పట్టణ వాసులు ఇంటి నుంచే పూర్తి స్థాయి మునిసిపల్ సేవలు పొందే సదుపాయం అందుబాటులోకి వచ్చింది. ఇందుకోసం ప్రత్యేకంగా వెబ్‌సైట్, ఆన్‌డ్రాయిడ్ మొబైల్ యాప్‌ను రూపొందించినట్టు చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. పట్టణ వాసులందరూ యాప్‌ను తమ సెల్‌ఫోన్‌లో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. యాప్‌లో మునిసిపల్ సమగ్ర సమాచారం నిరంతరం అందుబాటులో ఉంటుందన్నారు. రోజువారీగా అప్‌లోడ్ చేస్తామని తెలిపారు. సమస్యలపై ఫిర్యాదులను, అనుమతుల కోసం, ధృవీకరణ పత్రాల కోసం యాప్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు.

సస్యశ్యామలం

● నిన్న బీళ్లు.. నేడు పచ్చని మాగాని ● బునాదిగాని కాల్వ ఆయకట్టులో విస్తరిస్తున్న సేద్యం
● పంట పొలాలుగా మారుతున్న బీడు భూములు ● అలరిస్తున్న పచ్చని పంట పొలాలు


బునాదిగాని కాల్వ నీటి విడుదలతో దశాబ్దాలుగా సాగుకు నోచని మండలంలోని వందలాది ఎకరాల బీడు భూములకు మహర్దశ పట్టుకుంది. స్థానిక ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి చొరవతో కాల్వ విస్తరణ మరమ్మతు పనులు చేయించాక కాల్వకు నీరు విడుదలవుతోంది. దీంతో ఇన్నాళ్లు దేనికి పనికిరాకుండాపోయిన బీడు భూముల్లో పంటలు సాగు చేసేందుకు రైతులు సిద్ధమవుతున్నారు.

- బీబీనగర్

మండలంలోని మక్తానంతారం మూసీ కత్వా నుంచి దిగువనున్న వెంకిర్యాల, పడమటి సోమారం, రహీంఖాన్‌గూడెం, రాఘవాపురం, బ్రాహ్మణపల్లి, ఎర్రబెల్లి తండా మీదుగా బునాదిగాని కాల్వ నీళ్లు ముగ్దుంపల్లి వద్ద ఉన్న చిన్నేటివాగులోకి చేరుతున్నాయి. వాగులోని అనాజీపురం కత్వా ముగ్దుంపల్లి గ్రామ శివారులోని చెక్ డ్యాం పూర్తిగా నిండుకుని అలుగు దుంకుతున్నాయి. దిగువ వాగులో మూసీ నీళ్లు భువనగిరి మండలంలోని అనాజిపురం, బొల్లేపల్లి గ్రామాల మీదుగా వలిగొండ మండలం సంగెం వద్ద తిరిగి మూసీ నదిలో కలుస్తున్నాయి. ఏడాది క్రితం వరకు వర్షాభావాలు పరిస్థితి నెలకొని భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. చిన్నేటివాగుకు మూసీ నీళ్ల రాకతో ప్రస్తుతం జలకళతో అలలాడుతోంది. ఎర్ర బెల్లితండా, ముగ్దుంపల్లి, బ్రాహ్మణపల్లి, రాఘవాపురం, పడమటి సోమారం గ్రామాల పరిధిలోని బునాదిగాని కాల్వ ఆయకట్టు రైతులు బీడు భూములను చదును చేస్తూ వందలాది ఎకరాలను సాగుకు అనుగుణంగా మలుచుకున్నారు. ఇప్పటికే కాల్వల్లో మోటార్లు బిగించుకుని పైపులైన్ల ద్వారా తమ పొలాలకు నీరు మళ్లించుకుంటూ వరి పంటలు సాగు చేస్తున్నారు. ఇంకా అనేకచోట్ల సాగు చేసేందుకు భూములను చదును చేస్తున్నారు. దీంతో బునాదిగాని కాల్వ ఆయకట్టు మరో ఏడాది కాలంలో పూర్తిగా పచ్చని పంట పొలాలతో కనువిందు చేయనుంది.


బునాదిగాని కాల్వ


సాగుకు అనుగుణంగా సిద్ధం చేసిన భూములు


ఆయకట్టులో సాగులోకొచ్చిన పొలాలు

సంపూర్ణ అక్షరాస్యతకు కృషిచేయాలి

బీబీనగర్ : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది సంపూర్ణ అక్షరాస్యతకు కృషి చేయాలని ఎంపీపీ గోలి ప్రణీత కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సాక్షర భారత్ కోఆర్డినేటర్ల సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 17ఏళ్ల నుంచి 35ఏళ్ల వయస్సు గల నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్ది రాష్ట్రాన్ని సంపూర్ణ అక్షరాస్యత సాధించిన రాష్ట్రాల్లో ఒకటిగా నిలపాలని కో ఆర్డినేటర్లకు సూచించారు. అనంతరం పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సాక్షర భారత్ జిల్లా ఉపసంచాలకులు వెంకటేశ్వర్‌రావు, ఏపీవో మమత, ఈవోపీఆర్డీ నాగవేణి, ఎంసీవో గణేశ్, ఆయా గ్రామాల వీసీవోలు పాల్గొన్నారు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

భువనగిరి రూరల్ : భువనగిరి మండలం నందనం గ్రామంలో దళితుల స్మశానవాటిక స్థలాన్ని కబ్జా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గ్రామానికి చెందిన దళితులు బుధవారం భువనగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. స్మశాన వాటికలో గోరీలను ధ్వంసం చేసి భూమిని చదును చేస్తున్న వారిపై కేసు నమోదు చేయాలన్నారు. దళితుల స్మశాన వాటిక స్థలాన్ని సర్వే జరిపి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు కొండ మడుగు నర్సింహ, బట్టు రాంచంద్రయ్య, బర్రె సుదర్శన్, సిరిగి స్వామి, భట్టు నర్సింగ్‌రావు, కె నర్సయ్య, యదగిరి, మైసయ్య, పోచయ్య ఉన్నారు.

బస్వాపురం రిజర్వాయర్ సామర్థ్యాన్ని తగ్గించాలి

భువనగిరి రూరల్ : బస్వాపురం పెంపు నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకొని పాత డిజైన్ ప్రకారమే నిర్మించాలని భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపూర్ గ్రామానికి చెందిన బిఎన్ టీ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు బుధవారం ఆర్డీవో భూపాల్‌రెడ్డి, తహసీల్దార్ వెంకట్‌రెడ్డి, ప్రాజెక్ట్ అధికారులకు వినతిపత్రాలు అందించారు. అదేవిధంగా బాధితులకు పట్టణంలో పునరావాసం కల్పించాలని, వ్యవసాయ భూమికి బదులు వ్యవసాయ భూమి ఇవ్వాలన్నారు. యాదాద్రి దేవస్థానంలో కొత్తగా నియామకాలు జరిగితే బిఎన్ తిమ్మాపురం గ్రామస్తులకే ఇవ్వాలన్నారు.

సిరిసిల్ల ఎస్పీని సస్పెండ్ చేయాలి

భువనగిరి రూరల్ : సిరిసిల్ల జిల్లా నేరేళ్ల గ్రామంలోని దళితులపై అకారణంగా దాడి చేసిన ఎస్పీని వెంటనే సస్పెండ్ చేయాలని బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు రావుల సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎస్పీ, ఇసుక మాఫియాకు వత్తాసు పలుకుతూ దళితులపై దాడి చేయడం దారుణమన్నారు. థర్డ్ డిగ్రీ ప్రయోగించి వారి అనారోగ్యానికి కారణమైన ఎస్పీపై వెంటనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలన్నారు. అదే విధంగా బాధితులకు కార్పోరేట్ వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ఎస్సీ మోర్చ జిల్లా నాయకుడు పరమేశ్, జి యాకూబ్, జనార్ధన్, రవి, శ్రీకాంత్, స్వామి, సాగర్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ అనిత రామచంద్రన్‌కు వినతిపత్రం అందజేశారు.

14వ రోజుకు చేరిన ఎమ్మార్పీఎస్ దీక్షలు

భువనగిరి రూరల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంట్‌లో పెట్టాలని డిమాండ్ చేస్తూ మంద కృష్ణమాదిగ ఇచ్చిన పిలుపు మేరకు పట్టణంలో నిర్వహిస్తున్న నిరాహార దీక్షలు బుధవారానికి 14వ రోజుకు చేరాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణపై నాన్చుడు ధోరణి అవలంబిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్షలో ఎమ్మార్పీఎస్ నాయకులు నల్ల చంద్రస్వామి, బండారు శివశంకర్, ఇటుకాల స్వామి, దర్గాయి, దేవేందర్, దండు నరేశ్, కొండల్, కృష్ణ, దేవదాస్ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

బీబీనగర్ : మండలంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలో కాంట్రాక్ట్ కార్మికులు బుధవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 20,903 మంది విద్యుత్ కాంట్రాక్టు కార్మికులను సీఎం కేసీఆర్ పర్మినెంట్ చేసినందుకు కృతజ్ఞతగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసినట్టు వారు పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలి


మొక్కలు నాటుతున్న డీసీవో డాక్టర్ ప్రసన్న, బ్యాంక్ చైర్మన్ రమేష్, ఎండీ వెంకటేశం తదితరులు

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : పచ్చదనం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా హరితహారంలో భాగస్వాములై మొక్క లు నాటాలని జిల్లా సహకార అధికారి డాక్టర్ ప్రసన్న కోరా రు. పట్టణంలోని ఎస్ఎల్ఎన్ఎస్ అర్బన్ బ్యాంక్ ఆవరణలో సహకార శాఖ ఆధ్వర్యంలో బుధవారం హరిత హారం కార్యక్రమం నిర్వహించారు. దాదాపు వంద మొక్కలు నాటారు. కార్యక్రమంలో బ్యాంక్ చైర్మన్ జయిని రమేష్, ఎండీ.చెన్న వెంకటేశం, వైస్ చైర్మెన్ అందె శంకర్, డైరెక్టర్లు పోలా శ్రీనివాస్, మందడి వెంకట్‌రెడ్డి, కొలుపుల వివేకానంద, నువ్వుల సుధాకర్, యడవెల్లి నవీన్‌కుమార్, వంగేటి విజయభాస్కర్‌రెడ్డి, చల్లగురుగుల రఘుబాబు, సోమ రాజిరెడ్డి, గట్టు కృష్ణమూర్తి, జిల్లా సహకార ఆడిట్ అధికారి నాగేశ్వర్‌రావుతదితరులు పాల్గొన్నారు.

భువనగిరి గ్రీన్ టౌన్‌గా అభివృద్ధి చేద్దాం : చైర్‌పర్సన్

భువనగిరి టౌన్ : పట్టణమంతా మొక్కలు నాటి మునిసిపాలిటీని గ్రీన్‌టౌన్‌గా అభివృద్ధి చేద్దామని చైర్‌పర్సన్ సుర్వి లావణ్య, కమిషనర్ జి.వేణుగోపాల్‌రెడ్డి ప్రజలకు సూచించారు. హరితహారంలో భాగంగా స్థానిక 15వ వార్డు పరిధిలోని శివాలయం మఠం వద్ద బుధవారం మొక్కలు నాటి మాట్లాడారు. ప్రతి ఇంటికీ అందిస్తున్న మొక్కలు నాటి సంరక్షించాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బర్రె మహాలక్ష్మి, అధికారులు రశీద్, సతీష్‌కుమార్, సిద్దేశ్వరి, స్థానికులు పాల్గొన్నారు.


మొక్కలు నాటుతున్న చైర్‌పర్సన్, కమిషనర్

రెండిళ్లలో చోరీ

భువనగిరి క్రైం : పట్టణంలోని హుస్నేనాబాద్‌లో రెండిళ్లలో చోరీ జరిగిన సంఘటన మంగళవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని హుస్నేనాబాద్‌కు చెందిన వల్లాసు సత్యనారాయణ, గుమ్మిడి సుగుణమ్మ ఇళ్లలో చోరీ జరిగినట్టు తెలిపారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులు ఒక గదిలో నిద్రిస్తుండగా పక్కనే ఉన్న గదిలో దొంగలు పడి సామాన్లు చిందరవందరగా పడేసినట్టు గమనించారు. దొంగతనానికి ప్రత్నించగా ఎలాంటి వస్తువులు దొరకలేదని తెలిపారు. అదేవిధంగా గుమ్మిడి సుగుణమ్మ తన ఇంట్లో కాక ఎదురుగా ఉన్న ఇంట్లో నిద్రిస్తుంది. ఈ క్రమంలో ఇంట్లో ఎవరూ లేరని గమనించి దొంగలు దొంగతనానికి పాల్పడ్డారు. ఆరువేల నగదు, తులం బంగారం దొంగతనం జరిగినట్టు తెలిపారు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పట్టణ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

గ్యాస్ సమాచారం

సరఫరా తేదీ : 3-8-2017
గ్యాస్ కంపెనీ బుకింగ్ తేదీ
ఇండేన్ జూలై30 బుక్ చేసుకున్న వారికి సరఫరా.. ఆన్‌లైన్ బుకింగ్ 9848824365, 08685-245553.

కూరగాయల ధరలు

దోసకాయ కిలోకు 14, సొరకాయ8, టమాట48, చిక్కుడు40, క్యాప్సికం36, గోకరకాయ32, మిర్చి (లావు)65, మిర్చి (సన్న)46, క్యారెట్50, క్యాబేజీ10, బీన్స్40, బెండకాయ30, దొండకాయ24, పొట్లకాయ20, చామగడ్డ28, కాకరకాయ30, బీరకాయ28, ఆలుగడ్డ14, ఉల్లిగడ్డ14, కీర16, ఉల్లిపొరక14, వంకాయ22.

(భువనగిరి రూరల్)

సినిమాలు

భువనగిరి
ఓంకార్- వాసుకి
వసుంధర- ఫిదా
భద్రాద్రి - నిను కోరి
కెజీఆర్- గౌతమ్‌నంద

బతుకమ్మ చీరల పంపిణీకి

సన్నాహాలు



● ఎంగిలిపూల నుంచి తొమ్మిది రోజుల పాటు పంపిణీ ● చీరల నిల్వలకు గోదాముల గుర్తింపు
● పంపిణీకి గ్రామస్థాయి కమిటీలు ● జిల్లాలో 2.28 కుటుంబాలకు చీరల పంపిణీ

(ఆంధ్రజ్యోతి- యాదాద్రి)

తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ పండుగకు పేద కుటుంబాల మహిళలకు చీరల పంపిణీ చేయడానికి ప్రభుత్వం చేపడుతున్న వినూత్న కార్యక్రమం అమలుకు జిల్లా అధికార యంత్రాంగం సన్నాహాలు ప్రారంభించింది. పంపిణీ చేయనున్న చీరల డిజైన్లు వేరు చేయడం మొదలు.. వాటిని భద్రపరచడానికి గోదాములు, పంపిణీ కేంద్రాల ఏర్పాటు, గ్రామస్థాయిలో పంపిణీకి కసరత్తులు ప్రారంభించారు. ఆహార భద్రతా పథకం కార్డుగల ప్రతి కుటుంబంలో 18 సంవత్సరాలు నిండిన మహిళలందరికి చీరలను అందించాలని ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్రంలో సిరిసిల్ల వంటి చేనేతకారులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో చీరల తయారీకి ఆర్డర్లు జారీ చేసిన ప్రభుత్వం వాటిని సేకరించి, జిల్లాలకు సరఫరా చేయనుంది. అయితే ప్రభుత్వం సరఫరా చేసిన చీరలను గ్రామస్థాయిలో భద్రంగా నిల్వ చేయడమే కాకుండా ఎటువంటి పొరపాట్లు లేకుండా పంపిణీ చేయడానికి అవసరమైన చర్యలను జిల్లా అధికార యంత్రాంగం చేపడుతోంది. ఇందుకోసం ప్రత్యేకంగా జిల్లాస్థాయిలో నోడల్ అధికారిని నియమించడమే గాక గ్రామస్థాయిలో పంపిణీకి కమిటీలను ఏర్పాట్లు చేయనున్నారు.

తొమ్మిది రోజుల పాటు పంపిణీ

తెలంగాణ ప్రజలకు పెద్దపండుగ దసరా.. అంతకు ముందు తొమ్మిది రోజుల పాటు మహిళలు పూలతో ప్రకృతిని దైవంగా ఆరాధించే బతుకమ్మ పండుగ ప్రజల జీవన సంస్కృతికి ప్రతిబింభం. ఇటువంటి ప్రాముఖ్యతగల పండుగకు తెలంగాణ ఆడబడుచులకు చీరల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. బతుకమ్మ పండుగను ప్రారంభించే ఎంగిపూల నుంచి సద్దుల బతుకమ్మ పండుగ వరకు తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం అట్టహాసంగా చేపట్టడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.. రాష్ట్రంలోని 97లక్షల ఆహార భద్రతా కార్డులు గల కుటుంబాలకు ప్రయోజనం కలిగించేరీతిలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఈ ఏడాది కొత్తగా శ్రీకారం చుడుతోంది. దీని ప్రకారం యాదాద్రి భువనగిరి జిల్లాలో 2లక్షల 28వేల ఆహార భద్రతా కార్డులుగల కుటుంబాల్లోని మహిళలకు చీరలను అందించనున్నారు.

పంపిణీకి గ్రామస్థాయి కమిటీలు

బతుకమ్మ పండుగకు ముందే ఆయా గ్రామాలకు అవసరమైన వేలాది చీరలు సరఫరా కానున్నాయి. అయితే ఈ చీరలను ఆయాగ్రామాల్లో పంపిణీకి పాఠశాలలు, గ్రామపంచాయతీ కార్యాలయాలను కేంద్రాలుగా గుర్తించనున్నారు. అయితే పంపిణీ జరిగే వరకు చీరలను భద్రంగా నిల్వ చేయడానికి అనువైన ప్రదేశాలను గుర్తించాలని గ్రామస్థాయి అధికారులకు జిల్లా యంత్రాంగం ఆదేశాలు జారీ చేసింది. బతుకమ్మ చీరలను భద్రపరిచి.. పంపిణీ చేయడానికి గ్రామ, పట్టణ స్థాయిలో కమిటీలను కూడ ఏర్పాటు చేస్తున్నారు. గ్రామాల్లో గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ రెవెన్యూ అధికారి, గ్రామైఖ్య సంఘ ప్రతినిధి, చౌకధరల దుకాణ డీలర్ సభ్యులుగా, పట్టణ ప్రాంతాల్లో ఆయా వార్డు బిల్లు కలెక్టర్, వార్డులోని మహిళా సంఘాల సభ్యులు, రేషన్ దుకాణండీలర్ సబ్యులుగా కమిటీలు ఏర్పాటు చేయనున్నారు. ఈ కమిటీలు ఆయా గ్రామాలు, వా ర్డుల్లో ఆహార భద్రతా కార్డులు గల కుటుంబాల్లో మహిళల వివరాలు సేకరించి, వారికి బతుకమ్మ పండుగకు ప్రభుత్వ పరంగా చీరను అందించే భాద్యతలను చేపట్టాల్సిఉంటుంది. ఇందుకు మహిళా సంఘాలు, మెప్మా సంఘాలను భాగస్వామ్యం చేయనున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో డీఆర్‌డీవో, పట్టణ ప్రాంతంలో మునిసిపల్ కమిషనర్ బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం ఎటువంటి పొరపాట్లు లేకుండా సజావుగా నిర్వహించడానికి ప్రత్యేక శ్రద్ద తీసుకోనున్నారు.

ఎమ్మెల్యే అవినీతికి సాక్ష్యాలివే : బాలకృష్ణారెడ్డి

భువనగిరి టౌన్ : అభివృద్ధి పనుల పేరిట ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి అవినీతికి పాల్పడ్డారంటూ సమాచార హక్కు చట్టం పరిధిలో సేకరించిన వివరాలను యువ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జిట్టా బాలకృష్ణారెడ్డి తెలిపారు. భువనగిరిలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సొంత నిధులతో సీసీ రోడ్లు, బోరుబావులు ఏర్పాటు చేశానని ప్రచారం చేసుకున్న ఎమ్మెల్యే తన అనుచరుల పేరిట వివిధ గ్రామాల్లో బిల్లులు స్వీకరించాడని అన్నారు. తప్పుడు ప్రచారంతో ఎమ్మెల్యే ప్రజలను మోసగించాడని విమర్శించారు. ఎమ్మెల్యే వైఖరిపై గతంలోనే డీసీపీకి పిర్యాదు చేశామని తాజాగా లోకాయుక్తకు పిర్యాదు చేయనునన్నట్లు తెలిపారు. సేకరించిన వివరాల ఆధారంగా హైకోర్టులో పిటీషన్ వేయనున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు తాడూరి కృష్ణ, జక్కుల కమలాకర్, కుశంగుల రాజు, రత్నపురం శ్రీనివాస్, కస్తూరి పాండు, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.



సహచట్టంతో సేకరించిన పత్రాలను చూపిస్తున్న బాలకృష్ణారెడ్డి

నిమ్స్‌ను ప్రసూతి ఆస్పత్రిగా మారిస్తే ఊరుకోం

బీబీనగర్ : నిమ్స్‌ను ప్రసూతి ఆస్పత్రిగా మారిస్తే ఊరుకోమని యువ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ జిట్టా బాలకృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం ఆయన అనుచరులతో కలిసి నిమ్స్ భవనాలను పరిశీలించారు. అనంతరం విలేకరులతో ఆయ న మాట్లాడుతూ పూర్తి స్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తే వాలనే లక్ష్యంతో కోట్లాది రూపాయలు వెచ్చించి నిర్మించిన నిమ్స్ ను కేవలం ప్రసూతి ఆస్పత్రిగా మార్చాలని ప్రభుత్వం ఆలోచించ డం సిగ్గుచేటని విమర్శించారు.

ఆదర్శ వివాహంతో ఒక్కటైన యువజంట



యువ జంటను ఆశీర్వదిస్తున్న ప్రభుత్వ విప్ సునీత

ఆలేరు : మండలంలోని దిలావర్‌పూర్ గ్రామానికి చెందిన ఓ యువ జంటకు పట్టణంలో బుధవారం ఆదర్శ వివాహం చేశారు. గ్రామానికి చెందిన పంతంగి రంజిత్‌కుమార్, చెక్క ఉజ్వల కొంత కాలంగా ప్రేమించుకుంటున్నారు. వీరి పెళ్లికి ఇరువురు కుటుంబసభ్యులు వ్యతిరేకించారు. ఇద్దరు మేజర్లయినా కులాలు వేరు కావడంతో రెండు కుటుంబాలు పెళ్లికి నిరాకరించాయి. పెద్దలు వ్యతిరేకించిన పెళ్లి చేసుకుని తీరుతామని యువజంట పట్టుబడ్డారు. రంజిత్ కుమార్, ఉజ్వల తండ్రులు పంతంగి అంజయ్య, చెక్క వెంకటేష్ ఇరువురు సీపీఐ మండల నాయకులుగా వ్యవహరిస్తున్నారు. పార్టీ అధినాయకులు ప్రేమికుల కుటుంబసభ్యులను పార్టీ కార్యాలయానికి పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించి పెళ్లికి రెండు కుటుంబాలను ఒప్పించారు. దాంతో ఈ రెండు కుటుంబాలు ఆలేరులోని లక్ష్మీగార్డెన్‌లో ప్రేమజంటకు ఆదర్శ వివాహం జరిపించి ఒకటిగా చేశారు. కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు హాజరై ఈ జంటను ఆశీర్వదించారు. ప్రభుత్వ విప్ గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డి, టీడీపీ మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, టీడీపీ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు బండ్రు శోభారాణి, మార్కెట్ చైర్మన్ కె.సుమలత, సీపీఐ జిల్లా అధ్యక్షుడు గోద శ్రీరాములు, జిల్లా నాయకులు అయిలి సత్తయ్య, కేఎస్ఆర్ ఫౌండేషన్ సంస్థ చైర్మన్ రాంగోపాల్‌రెడ్డి, ఎంపీపీ అనసూయ, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు పేరపు రాములు, ఎస్ఐ నర్సింహులు, పలు పార్టీల నాయకులు వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ అనితారామచంద్రన్


స్వాతంత్ర్య వేడుకలకు సన్నద్ధం కావాలి : కలెక్టర్

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : జిల్లాలోని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి స్వాతం త్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని కలెక్టర్ అనితారామచంద్రన్ ఆదేశించారు. బుధవారం తన ఛాంబర్‌లో వివిధశాఖల అధికారులతో స్వాతంత్ర వేడుకల ఏర్పాట్ల సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులు తమ శాఖలు సాధించిన ప్రగతిపై నివేదికలు అందించాలని సూచించారు. ఈ ప్రగ తి నివేదిక ఆధారంగా జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలుపై ముఖ్యఅతిథి ప్రసంగం సిదధం చేయాలని సీపీవోను ఆదేశించారు. రెవెన్యూ, మునిసిపల్, ఆర్అండ్‌బీ శాఖలు పేరేడ్ గ్రౌండ్‌లో వేడుకల కోసం తగు ఏర్పాట్లు చేయాలన్నారు. అభివృద్ధి కార్యక్ర మాలను ప్రదర్శిస్తూ వివిధ శాఖలు శకటాలను రూపొందించాలన్నారు. లబ్ధిదారులకు రుణాలు, ఆస్తుల పంపిణీకి సంక్షేమ శాఖ అధికారులు తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. సమావేశంలో జేసీ రవినాయక్, డీఆర్వో, డీఆర్‌డీవో పాల్గొన్నారు.

ఉపాధి సిబ్బందిపై ఆగ్రహం

ఆత్మకూరు(ఎం) : మండలంలోని ఉపాధి సిబ్బందిపై డీఆర్‌డీఏ అడిషనల్ పీడీ సురేష్‌చంద్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో హరితహారంపై ఉపాధి సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాలవారీగా ఎన్ని గుంతలు తీశారు, ఎన్ని మొక్కలు నాటించారని ఫీల్డ్ అసిస్టెంట్లను పీడీ వివరాలు అడిగారు. అందులో పలు గ్రామాల ఫీల్డ్ అసిస్టెంట్లు తక్కువ శాతంలో మొక్కలు నాటారని తెలియడంతో వారిని మందలించారు.

మినీ లోకం



మంచి మాట

ఇష్టమైన పనిని ఏవరైనా చేస్తారు కానీ గొప్పవారు మాత్రం చేస్తున్న ప్రతి పనిని ఇష్టపడతారు.

- షేక్‌స్పియర్



డాక్టర్ అబ్దుల్‌ఘనీ బాలసాహిత్యం ఆవిష్కరణ

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : జిల్లా కేంద్రానికి చెందిన బహుభాష పండితులు, భువనగిరి ప్రభుత్వ ఉన్నతపాఠశాల హిందీ అధ్యాపకుడు డాక్టర్ అబ్దుల్‌ఘనీ అనువదించిన బంగారు శిల బాల సాహిత్య పుస్తకాన్ని సాహిత్య అవార్డు గ్రహీత ప్రొఫేసర్ ఎన్.గోపి, తెలంగాణ సాహిత్య అకాడమి అధ్యక్షుడు నందిని సిద్ధారెడ్డి ఆవిష్కరించారు. హైదరాబాద్ నేషనల్ బుక్‌ట్రస్ట్ కాన్ఫరెన్స్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో అబ్దుల్ ఘనీ వివిధబాషాలల్లో చేస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో నేషనల్ బుక్‌ట్రస్ట్‌సంపాదకులు డాక్టర్ పత్తిపాక మోహన్, సాహితీవేత్తలు ఆడేపు లక్ష్మీపతి, దాసరి వెంకటరమణ, ఎస్ఆర్‌సీ డైరెక్టర్ సాయన్న తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీ రుణాల దరఖాస్తు గడువు పొడిగింపు

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : ఎస్సీ వర్గాలకు సబ్సిడీ రుణాల మంజూరుకు లబ్ధిదారులు దరఖాస్తుల గడవును ఈ నెల 15వ తేదీ వరకు పొడిగించినట్టు కలెక్టర్ అనితా రామచంద్రన్ తెలిపారు. లబ్ధిదారులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకుని, ధృవీకరణ పత్రాలను సంబంధిత ఎంపీడీవోలకు అందించాలని సూచించారు.

విద్యార్థి, కుల, మత సంఘాల ప్రవేశాలను నిషేధించాలి

యాదాద్రి, ఆంధ్రజ్యోతి : వివిధ విద్యార్థి, కుల, మత సంఘాలు విద్యా సంస్థల్లోకి ప్రవేశాలను నిషేధించాలని కోరుతూ ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు బుధవారం జేసీ రవినాయక్‌కు వినతి పత్రం అందించారు. అనేక వ్యయ ప్రయాసలతో కేజీ నుంచి పీజీ వరకు సజావుగా విద్యాసంస్థలు నిర్వహిస్తుండగా, వ్యక్తిగత కార్యక్రమాలకు ధర్నాలు, రాస్తారోకోలకు విద్యార్థులను పంపించాలని సంఘాల నాయకులు ఒత్తిడి తెస్తున్నారని పేర్కొన్నారు. వీరిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

మురుగు... మరుగయ్యేదెన్నడో?

- సూర్యాపేటలో ఎస్టీపీకి జాడ లేని నిధులు
- అటకెక్కిన రూ.42 కోట్ల ప్రతిపాదనలు
- నల్లగొండ, మిర్యాలగూడల్లో నత్తనడకన
- మూడు మునిసిపాలిటీల్లో ఇదీ నాలాల దుస్థితి


పేటలో పూర్తికాని నాలా పనులు


నల్లగొండ శ్రీరాంనగర్‌ కాలనీలో పరిస్థితి ఇదీ...


మిర్యాలగూడలో వర్షమొస్తే జలమయమే...

(నల్లగొండ)

పట్టణాల్లో పారిశుధ్యం నిర్వహణ, మురుగు కాల్వలు, అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీల పనులు అటు ప్రభుత్వానికి ఇటు మునిసిపల్‌ అధికారులకు పట్టడం లేదు. వర్షాకాలం కావడంతో కొద్దిపాటి వర్షాలకే వీధులు జలమయమవుతున్నాయి. నాలాలు, కాల్వలు ఆక్రమణకు గురవడంతో రోడ్లపైకి మురుగు పొంగి ప్రవహిస్తోంది. డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారడంతో పట్టణాల్లో పరిస్థితి దారుణంగా మారింది. ప్రధానంగా ప్రజారోగ్య శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న పనులు నత్తనడకన సాగుతున్నాయి. నల్లగొండ, మిర్యాలగూడ, సూర్యాపేటలో పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి. పారిశుధ్య సమస్యతో దోమల బెడద తీవ్రమైంది. ఇక క్రిమికీటకాలైతే ఇళ్లల్లోకే వస్తూ ఇబ్బంది పెడుతున్నాయి. మురికివాడల్లో జనం పరిస్థితి చెప్పనలవిగా ఉంది.

సూర్యాపేటకు ఎస్టీపీ నిధులేవీ?

సూర్యాపేట పట్టణంలో నాలా పనులు తొమ్మిదేళ్లుగా సాగుతున్నాయి. పూర్తిస్థాయిలో ఇక్కడ పనులు నిర్వహించేందుకు సీవరేజ్‌ ట్రీట్‌మెంట్‌ ప్లాంటు (ఎస్టీపీ) కోసం ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ప్రజారోగ్య శాఖ రూ.42 కోట్లతో రీ ఎస్టిమేషన్‌ వేసి ప్రతిపాదనలు పంపినా ప్రభుత్వం నిధులు మంజూరు చేయలేదు. పట్టణంలో ప్రధాన నాలా పనులు పూర్తి కాక పోవడంతో వీధుల్లోకే మురుగు నీరు చేరుతోంది. ఇక్కడ ఏడు నాలాలపై బ్రిడ్జిల నిర్మాణాలు, సిమెంటు లైనింగులు, పుల్లారెడ్డి చెరువుపై కట్ట నిర్మాణం, సీవరేజ్‌ ట్రీట్‌మెంట్‌ ప్లాంటు కోసం ప్రతిపాదనలకు ఆమోదం తెలిపి రూ.42 కోట్లు విడుదల చేయాల్సి ఉంది. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి అధికారులు తీసుకుపోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారన్న విమర్శ ఉంది.

నల్లగొండ, మిర్యాలగూడల్లో నత్తనడకన

నల్లగొండ, మిర్యాలగూడల్లో ఎస్టీపీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. టెండర్లు పిలిచి ఏడాదవుతున్నా 25 శాతం పనులు కూడా పూర్తి కాలేదు. వర్షాలు భారీగా కురిస్తే మునిసిపాలిటీల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. కొద్దిపాటి వర్షానికే వీధులన్నీ జలమయమవుతున్నాయి. కొన్ని వీధులైతే చెరువులను తలపిస్తున్నాయి. మిర్యాలగూడలో 2007లో ప్రారంభమైన అండర్‌ గ్రౌండ్‌ డ్రైనేజీ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రూ.133 కోట్లతో పనులు ప్రారంభించినప్పటికీ నేటికీ పూర్తికాలేదు. 2011 మార్చి నాటికే పనులు పూర్తి కావాల్సి ఉండగా, ప్రస్తుతం మందకొడిగా సాగుతున్నాయి. మిర్యాలగూడ పట్టణంలో మరో ప్రధాన సమస్య స్టమ్‌ వాటర్‌ డ్రైనేజీ. 2006లో రూ.46కోట్లతో ప్రారంభించిన స్టమ్‌ వాటర్‌ డ్రైనేజీ పనులు నేటికీ పూర్తికాలేదు. నల్లగొండ పట్టణంలో మునిసిపల్‌ అధికారుల ముందు చూపు లేక పోవడంతో పలు కాలనీల్లో ఇళ్లల్లోకే నీరు చేరుతోంది. వరద నీరు, డ్రైనేజీ నీటితో ప్రజలు ఇబ్బందులెదుర్కొంటున్నారు. చిన్న వర్షానికే కాల్వలు పొంగుతున్నాయి. మునిసిపల్‌ అధికారులు మాస్టర్‌ ప్లాన్‌ ప్రకారం పనులు చేపట్టడం లేదన్న విమర్శలు ఉన్నాయి.


చందంపేట కేజీబీవీలో రికార్డులను పరిశీలిస్తున్న శ్రీహరి

కేజీబీవీల్లో విద్యార్థినులకు
నాణ్యమైన విద్య అందించాలి

● ఎస్‌ఎస్‌ఏ అదనపు డైరెక్టర్‌ శ్రీహరి

చందంపేట: కస్తూర్బా విద్యాలయాల్లో బాలికలకు నాణ్యమైన విద్య అందించాలని సర్వశిక్ష అభియాన్‌ అదనపు డైరెక్టర్‌ శ్రీహరి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బందితో మాట్లాడుతూ, విద్యార్థినులకు నాణ్యమైన విద్య అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలని సూచించారు. మెనూ, ఉపాధ్యాయినీలు సమయపాలన పాటించాలన్నారు. ప్రతి రోజూ ఒకరు రాత్రివేళలో విద్యార్థినులతోపాటు బస చేయాలని సూచించారు. ఏదైనా సమస్యలుంటే ఎప్పటికప్పుడు ఉన్నత అధికారుల దృష్టికి తేవాలన్నారు. అలసత్వం ప్రదర్శిస్తే శాఖాపరమైన చర్యలుంటాయని హెచ్చరించారు. అనంతరం పాఠశాలలో వండిన భోజనాన్ని రుచిచూశారు. ఆయన వెంట డీఈవో చంద్రమోహన్‌, జీసీడీవో అరుణశ్రీ, ఎంఈవో ఈ. సామ్యానాయక్‌, పాఠశాల స్పెషల్‌ ఆఫీసర్‌ నీలాంబరి తదితరులు ఉన్నారు.

నేరేడుగొమ్ము: మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన కస్తూర్బా పాఠశాలను సర్వశిక్ష అభియాన్‌ అదనపు డైరెక్టర్‌ శ్రీహరి బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో వసతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో తాగునీటి సమస్య ఉందని విద్యార్థినులు ఆయన దృష్టికి తేగా సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట డీఈవో చంద్రమోహన్‌, జీసీడీవో కరుణశ్రీ ఉన్నారు.

నిధులు నిల్‌... జడ్పీ డల్‌

- ఉత్సవ విగ్రహాలుగా ప్రజాప్రతినిధులు
- ప్రజా సమస్యలు పరిష్కరించలేని పరిస్థితి
- మారుమూల ప్రాంతాల్లో కుంటుపడిన అభివృద్ధి
- అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం కరువు
- మొక్కుబడిగా మారిన సమావేశాలు
- నేడు జడ్పీ సర్వసభ్య సమావేశం

(నల్లగొండ)

ప్రతి మూడు నెలలకు ఒకమారు జరిగే జిల్లాపరిషత్‌ సమావేశం మొక్కుబడిగా మారింది. స్టాండింగ్‌ కమిటీ సమావేశాల అనంతరం నిబంధనల మేరకు జడ్పీ సమావేశం నిర్వహించడం తప్ప వీటి వల్ల ప్రయోజనం లేకుండా పోయింది. కేవలం రూ.3 కోట్ల జనరల్‌ ఫండ్‌తో జడ్పీ పాలన సాగుతోంది. పాలకవర్గం ఏర్పడి మూడున్నరేళ్ళు దాటినా అభివృద్ధి పనులు చేపట్టేందుకు నిధులు లేక ప్రజలకు చేరువ కాలేకపోయింది. జడ్పీటీసీ సభ్యులు వారి పరిధిలోని గ్రామాలకు వెళ్లలేని పరిస్థితి. సర్పంచ్‌లకు ఉన్న గౌరవం కూడా దక్కడం లేదన్న భావన, నిధులు లేక అభివృద్ధి పనులు చేపట్టలేకపోతున్నామన్న ఆవేదనను వారు వ్యక్తం చేస్తున్నారు. జిల్లాల విభజనతో కేంద్రం నుంచి అధిక నిధులు వస్తాయని అంతా భావించారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల ఆధారంగానే గుర్తిస్తోంది. గత ఏడాది ప్రత్యేక నిధుల కింద రాష్ట్రానికి కేవలం రూ.35 కోట్లు రాగా, ఉమ్మడి నల్లగొండ జిల్లాకు దక్కింది రూ.3.5కోట్ల మేర ఉండగా, అవి కూడా నేటికీ విడుదల కాలేదు.

నిధుల కొరతతో సతమతం

మూడున్నరేళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్రంలో కేంద్ర ప్రభుత్వం నుంచి ఏటా జిల్లాకు బీఆర్‌జీఎఫ్‌ నిధులు రూ.35 కోట్ల మేర వచ్చాయి. ఈ నిధులతో మారుమూల ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టేవారు. ప్రస్తుతం ఈ నిధులు విడుదల కావడం లేదు. 14వ ఆర్థిక సంఘం కింద గ్రామ పంచాయతీలకే నేరుగా నిధులు వెళ్తున్నాయి. బీఆర్‌జీఎఫ్‌ నిధులు జడ్పీకి వస్తే రోడ్లు, అంగన్‌వాడీ భవనాలు, పశువుల ఆస్పత్రులు, పాఠశాలల ప్రహరీలు, మంచినీటి పథకాల మరమ్మతులు, డ్రైనేజీలు, ఇతర అభివృద్ధి పనులు చేపట్టే వెసులుబాటు ఉండేది. ప్రస్తుతం ఆ పరిస్థితి లేకుండా పోయింది. బీఆర్‌జీఎఫ్‌తోపాటు ఎస్‌ఎఫ్‌సీ గ్రాంట్లు, నాన్‌ సీఆర్‌ఎఫ్‌, సీఆర్‌ఎఫ్‌ గ్రాంట్లు కూడా లేకుండా పోయాయి. ఈ మూడున్నరేళ్లలో జిల్లాపరిషత్‌ రూ.350 కోట్ల నిధులను కోల్పోవడంతో జిల్లా అభివృద్ధిపై ప్రభావం పడింది.


ఉత్సవ విగ్రహాలుగా జడ్పీ సభ్యులు

నిధులు లేక జిల్లాపరిషత్‌లో జడ్పీటీసీలు ఉత్సవ విగ్రహాలుగా మారారు. సర్వసభ్య సమావేశాలకు హాజరవుతున్నప్పటికీ వారి ప్రాంతాలకు రావాల్సిన పనులు, నిధులు సాధించుకోలేక పోతున్నారు. అదే విధంగా ప్రోటోకాల్‌ పాటించడం లేదన్న బాధ వారిని వేధిస్తోంది. అరకొరగా వస్తున్న నిధులను కొన్ని ప్రాంతాల్లో ఎమ్మెల్యేలు ఎగరేసుకుపోతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మొత్తం మీద అభివృద్ధి పనులు చేపట్టలేక, గ్రామాలకు వెళ్లలేక జడ్పీటీసీల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కేంద్రం నుంచి నిధులు రాని నేపథ్యంలో కనీసం రాష్ట్ర ప్రభుత్వమైనా నిధులు కేటాయిస్తుందని ఆశించినప్పటికీ చుక్కెదురే అవుతోంది.

ప్రజలు, రైతుల గురించి ప్రస్తావించరా!


జిల్లాపరిషత్‌ సమావేశం ఈ సారైనా అర్థవంతంగా నిర్వహిస్తారా లేక మొక్కుబడిగానే కొనసాగిస్తారా అనేది వేచి చూడాల్సిందే. రెండు మూడు గంటల్లోనే సమావేశాలు ముగుస్తుండటంతో ప్రజలు, రైతుల సమస్యలు చర్చకు రావడం లేదు. జిల్లాల విభజన నేపథ్యంలో ఆయా జిల్లాల జడ్పీటీసీలు వారి మండలాల గురించి ప్రస్తావించడానికే సమయం సరిపోవడం లేదని భావిస్తున్నారు. ఇక తీర్మానాలు చేసినప్పటికీ అవి ఉపయోగం లేనివిగా ఉంటున్నాయని అభిప్రాయపడుతున్నారు. డీపీసీ సమావేశం జాడ లేకుండా పోయింది. ప్రస్తుతం సాగర్‌ ఆయకట్టు రైతులు ఆందోళనలో ఉన్నారు. సాగర్‌లో నీరు లేకపోవడంతో వరి నాట్లు కాలేదు. మెట్ట ప్రాంతాల్లో కూడా రైతులు గందరగోళంలో ఉన్నారు. నాలుగో విడత రుణమాఫీ ఇంత వరకు వారి ఖాతాల్లో జమ కాలేదు. పంట రుణాలు కూడా అరకొరగానే ఇచ్చారు. ఇక అధికారులు, ప్రజాప్రతినిధుల మధ్య సమన్వయం కొరవడుతోంది. సమావేశాలకు అధికారులు హాజరుకాకుండా ద్వితీయ శ్రేణి అధికారులే వస్తున్నారు. దీనిపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలో గురువారం జడ్పీ సర్వసభ్య సమావేశం జరగనుంది.

● యాదాద్రి సమాచారం



ఉదయం : 4.00 గంటలకు సుప్రభాతం, 4.30: బిందెతీర్థం, ఆరాధన, 5.00 బాలభోగం, 5.30: సర్వ దర్శనాలు ప్రారంభం, 7.30: నిజాభిషేకం, 8.15: సహస్ర నామార్చన, 8.45 సర్వ దర్శనాలు, సుదర్శన నారసింహ యాగం 10.30 నిత్య కల్యాణోత్సవం, **మధ్యాహ్నం :** 12.00 స్వామివారి మహా నివేదన, 1.00 దర్శనాలు తిరిగి ప్రారంభం, **సాయంత్రం :**4.00 ప్రత్యేక దర్శనాలు, 5.00 ఉభయ దర్శనాలు, 6.00 : అలంకార తిరువీధి సేవ, **రాత్రి :** 7.00 మూలవరులకు ఆరాధన, 7.30: సహస్రనామార్చన, 8.15: దర్శనాలు తిరిగి ప్రారంభం, 9.00: నివేదన, 9.30: శయనోత్సవ దర్శనం, 9.45: ద్వార బంధనం.


● సాగర్‌ సమాచారం



నాగార్జునసాగర్‌ :
నిల్వ సామర్థ్యం : 590.00 (అడుగులు)
ప్రస్తుతం : 500.70 (అడుగులు)
(116.41 టీఎంసీలు)


నీటి విడుదల
ఎడమ కాల్వ : నిల్‌
కుడి కాల్వ : నిల్‌
జలవిద్యుత్‌ కేంద్రం : నిల్‌
ఎస్‌ఎల్‌బీసీ : 400 క్యూసెక్కులు
అవుట్‌ ఫ్లో : 400 క్యూసెక్కులు
ఇన్‌ఫ్లో : 400 క్యూసెక్కులు
శ్రీశైలం నీటిమట్టం : 777.90 అడుగులు

● మూసీ సమాచారం




నిల్వ సామర్థ్యం : 645 అడుగులు
ప్రస్తుతం : 632.70 అడుగులు
ఇన్‌ఫ్లో : నిల్‌
అవుట్‌ ఫ్లో : 40 క్యూసెక్కులు

● పులిచింతల సమాచారం



పూర్తిస్థాయి నీటి నిల్వ: 45 టీఎంసీలు
ప్రస్తుత నీటి నిల్వ : 3.20 టీఎంసీలు
ఇన్‌ఫ్లో : నిల్‌
అవుట్‌ ఫ్లో : నిల్‌

● శాలిగౌరారం ప్రాజెక్టు



శాలిగౌరారం ప్రాజెక్ట్‌ పూర్తిస్థాయి నీటిమట్టం 21అడుగులు కాగా, 20.6 అడుగులుగా నమోదైంది.

డయాలతుస్



● భువనగిరికి మంజూరైన డయాలసిస్ కేంద్రాన్ని రద్దు చేసిన వైద్య ఆరోగ్యశాఖ
● సరైన భవనం లేదంటూనే, హైద్రాబాద్ దగ్గరగా ఉన్నందున రద్దు చేశామంటూ ముక్తాయింపు
● జిల్లాలో సుమారు 1000 మంది కిడ్నీ బాధితులు

(భువనగిరి టౌన్)

జిల్లాల పునర్విభజన అనంతరం ప్రతి జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేస్తామని, మూడో ధఫాలో మంజూరు చేయనున్న 30 డయాలసిస్ కేంద్రాల్లో భువనగిరి ఏరియా అసుపత్రికి ప్రాధాన్యం ఇస్తున్నామని వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి ఏరియా ఆసుపత్రిలో తనిఖీకి వచ్చిన సందర్భంగా స్వయంగా ప్రకటించారు. ఇందుకు కొనసాగింపుగా వైద్య శాఖ ఇటీవల డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేయనున్న ఆసుపత్రుల జాబితా విడుదల చేసింది. కానీ ఆ జాబితాలో మాత్రం భువనగిరి ఉసేలేదు. కానీ సూర్యాపేటలో జిల్లాలో 10 యూనిట్ల సామర్థ్యంతో ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొనగా నల్లగొండ జిల్లా ఆసుపత్రిలో ఏడాది క్రితమే డయాలసిస్ సేవలు అందుబాటులోకి వచ్చాయి. అయితే భువనగిరి ఏరియా ఆసుపత్రిలో సరైన భవన వసతి లేదని, జిల్లా కిడ్నీ రోగులకు హైద్రాబాద్ నగరం సమీపంలో ఉన్నందున యాదాద్రి భువనగిరి జిల్లాకు డయాలసిస్ కేంద్రాన్ని మంజూరు చేయడం లేదని అధికారులు ముక్తాయింపు ఇచ్చుకున్నారు.


జిల్లాలో 1000 మంది బాధితులు

జిల్లాలో సుమారు 1000 మంది డయాలసిస్ చేయించుకునే బాధితులు ఉన్నట్లు ఒక అంచనా. వీరిలో మెజారిటీ రోగులు వారానికి రెండు, మూడు పర్యాయాలు డయాలసిస్ చేయించుకుంటారు. ఆరోగ్యశ్రీ పథకంలో కొందరు, హెల్త్ కార్డులు, స్వచ్ఛంద సంస్థల చేయూతతో మరికొందరు, నగదు చెల్లించి ఇంకొందరు చికిత్స చేయించుకుంటున్నారు. డయాలసిస్ కోసం వీరంతా హైద్రాబాద్‌లోని వివిధ ఆసుపత్రులకు వెళ్తుంటారు. డయాలసిస్ కోసం 4 గంట లు, ప్రయాణం కోసం మరో 4 గంటలు స్థూలంగా 8 గంటలు వెచ్చిస్తున్నారు. పైగా రోగితో పాటు ఒకరు సహాయంగా వెళ్లాల్సిందే. దీంతో సమయం వృథా అవుతుండడంతో పాటు రోగుల ఆరోగ్యంపై ప్రయణ భారం ప్రభా వం చూపుతోంది. జిల్లా కేంద్రంలో డయాలసిస్ కేంద్రా న్ని ఏర్పాటు చేయగలిగితే రోగులకు ఆర్థిక భారం తగ్గడంతో పాటు ప్రయాణ భారం తగ్గుతుంది.

డయాలసిస్ ఎందుకంటే...

మానవుడి ఆరోగ్యంలో మూత్రపిండాలది కీలక పాత్ర. మూత్రపిండాలు రక్తాన్ని శుద్ధిచేస్తూ మలినాలను మల మూత్రాల ద్వారా శరీరం వెలుపలికి విసర్జింపజేస్తాయి. మూత్ర పిండాలు పనిచేయని పక్షంలో రక్తంలోని లవణాలు ఇతర విలువైన మూలకాలు విసర్జింపబడతాయి. దీంతో ఆరోగ్యం క్షీణిస్తుంది. ఈ నేపథ్యంలో మూత్రపిండాలు శరీరంలో చేయాల్సిన ప్రక్రియను డయాలసిస్ ద్వారా నిర్వహిస్తారు.

డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి



జిల్లా కేంద్రంలో డయాలసిస్ కేంద్రాన్ని వెంటనే ఏర్పాటు చేయాలి వారానికి రెండు మార్లు డయాలసిస్ కోసం హైద్రాబాద్‌కు వెళ్తున్నాను. దీంతో ఆర్థికంగా, శారీరకంగా పలు ఇబ్బందులకు గురవుతున్నాను. భువనగిరి ఏరియా అసుపత్రిలో డయాలసిస్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తే మాకు బాధలు తప్పుతాయి.

- గుర్రాల వెంకటేశ్, భువనగిరి

మంజూరైంది రద్దు కావడం బాధాకరం



భువన గిరి ఏరియా ఆసుపత్రికి మంజూరైన డయాలసిస్ కేంద్రం రద్దుకావడం బాధాకరం అధికారులు, నేతల హామీల మేరకు మంజూరైన కేంద్రం ఆ వెంటనే రద్దు కావడం జిల్లా ప్రముఖుల అసమర్థతను చాటుతున్నది. ఇప్పటికైనా డయాలసిస్ కేంద్రాన్ని రప్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలి.

- హిరేకార్ చంద్రమౌళి, భువనగిరి

అధికారుల చర్యతో రోగులకు తీరని నష్టం...



మంజూరైన డయాలసిస్ కేంద్రాన్ని అధికారులు రద్దు చేయడం జిల్లాలోని కిడ్ని రోగులకు తీరని నష్టం వాటిల్లుతోంది. ఆరోగ్యశ్రీ పథకంలో ఉచితంగా డయాలసిస్ అందుతున్నప్పటికీ స్వచ్ఛంద సంస్థలు మాత్రం నెలకు రూ.2వేలు, ప్రతీ డయాలసిస్‌కు రూ.500 ఫీజుగా వసూలు చేస్తున్నాయి. ప్రైవేట్ ఆసుపత్రుల్లో రూ.2వేల నుంచి రూ.3వేల వరకు చెల్లించాల్సి వస్తోంది. రవాణా, ఇతర ఖర్చుల పేరిట అదనంగా రూ.500 వరకు ఖర్చవుతోంది. వారానికి రెండు పర్యాయాల చొప్పున నెలకు ఎనిమిది మార్లు హైద్రాబాద్ ఆసుపత్రులకు డయాలసిస్ రోగులు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలో డయాలసిస్ వైద్య సేవలు అందుబాటులోకి తేగలిగితే రోగులకు పెను ప్రయోజనాలు ఒనగూరుతాయి.

యాదాద్రిలో శ్రావణ పూజలు



స్వామి గజవాహన సేవోత్సవం నిర్వహిస్తున్న అర్చకులు

యాదాద్రి టౌన్ : యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో బుధవారం శ్రావణ పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. వేకువజామున స్వయంభువులను ఆరాధించి బాలాలయ కవచమూర్తులను కొలిచారు. ఆలయ మండలపంలో ఉత్సవమూర్తులను దివ్యమనోహరంగా అలంకరించి గజవాహన సేవోత్సవం నిర్వహించి నిత్య కల్యాణపర్వాలను ఆగమ శాస్త్ర పద్ధతిలో చేపట్టారు. అనుబంధ శివాలయంలో రామలింగేశ్వరుడికి ఆస్థానపరంగా ఆరాధనలు, ఉప ఆలయంలో చరమూర్తులకు, వ్రత మండపంలో సత్యదేవుడి వ్రతాలు శైవ సంప్రదాయరీతిలో కొనసాగాయి. స్వామికి బుధవారం భక్తుల నుంచి రూ.6,42,528 ఆదాయం సమకూరింది.

కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ పూజలు

స్వామిని బుధవారం కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్ దర్శించకున్నారు. ఆయనకు ఆలయ మర్యాదలతో అర్చకులు స్వాగతం పలికారు. ఆయన బాలాలయంలోని కవచమూర్తుల వద్ద సువర్ణ పుష్పార్చన పూజలు చేపట్టారు. ఆలయ మండపంలో అర్చకులు ఆయనకు స్వామి ఆశీస్సులను అందజేశారు. ఆయన వెంట పర్యవేక్షకులు ఏఈవో దోర్బల భాస్కరశర్మ, పర్యవేక్షకులు సంద్ర మల్లేశం, సిబ్బంది శ్రీకాంత్ సింహాచార్యులు, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య ఉన్నారు.

అభివృద్ధి పనులను పరిశీలించిన కిషన్‌రావు

యాదాద్రి ఆలయ పునర్నిర్మాణ పనులను బుధవారం వైటీడీఏ వైస్ చైర్మన్ కిషన్‌రావు పరిశీలించారు. ఆయన ప్రధానాలయం, ముఖ మండపం, రాజగోపురాలు, రక్షణగోడ నిర్మాణాలు జరుతున్న ప్రాంతాల్లో కలియదిరిగి పనులను పరిశీలించారు. దేవస్థాన ఈవో గీతారెడ్డి ఆయనకు పనుల పురోగతిని వివరించారు. నిర్మాణ పనులు వేగంపై ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. పనులను మరింత వేగంగా చేపట్టాలని, అనుకున్న సమయాని కంటే ముందుగానే పూర్తి కావానే నిర్మాణ సంస్థల ప్రతినిధులను, శిల్పి కాంట్రాక్టర్లను ఆదేశించారు.

శాస్త్రోక్తంగా నారాయణ అష్టాక్షరీ హోమం

యాదగిరిగుట్ట పట్టణంలో కొండకింద పాత జడ్పీ హైస్కూల్ మైదానంలో బుధవారం అయుత శ్రీ మహావిష్ణు యాగంలో భాగంగా నారాయణ అష్టాక్షరీ జపం, హోమ పూజలు శాస్త్రోక్తంగా జరిగాయి. యాగశాల మండపంలో రుత్వికులు వేద పారాయణాలు, మూల మంత్ర జప పఠనం చేశారు. యాగశాలలో పంచసూక్త, నారాయణ అష్టాక్షరీ మూల మంత్ర హోమ పూజలు కొనసాగాయి. ఈ విశేష పూజలను యాజ్ఞీకస్వామి రాజశేఖరశర్మ, అయ్యప్పశర్మ నిర్వహించారు. అయుత శ్రీ మహావిష్ణు యాగంలో గురువారం ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని యాగశాలలో అహోరాత్ర పూజలు, మండపంలో భక్తి భజనలు కొనసాగుతాయని యాగకర్త కేసాప్రగడ హరిహరనాథశర్మ తెలిపారు.



ఆలయ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కిషన్‌రావు



కుద్బుల్లాపూర్ ఎమ్మెల్యే వివేకానందగౌడ్‌కు ఆశీర్వచనం

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 9

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల నుంచి మెయిల్స్, సందేశాలు అందుకుంటారు. పొదుపు పథకాలు, పెట్టుబడులకు ప్రణాళికలు రూపొందిస్తారు. విద్యార్థులకు శుభప్రదం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. గతించిన వ్యక్తులను స్మరించుకుంటారు. కుటుంబ సభ్యుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపుతారు. రియల్ ఎస్టేట్ రంగాల వారికి అనుకూలం.

మిథునరాశి:(మే21-జూన్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. వేడుకల్లో పాల్గొంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు ఫలిస్తాయి. కొత్త స్నేహాలు, పరిచయాలు ఆనందం కలిగిస్తాయి.

కర్కాటకరాశి:(జూన్22-జూలై23): పరిశ్రమలు, వ్యవసాయరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఆస్పత్రులు, హోటల్, ఔషధ రంగా వారు లాభాలు ఆర్జిస్తారు. ఆర్థిక విషయాల్లో సహోద్యోగుల సహకారం లభిస్తుంది.

సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): ప్రేమానుబంధాలు బలపడతాయి. కొత్త స్నేహాలు చిగురిస్తాయి. చిన్నారుల విద్యా విషయాలపై దృష్టి సారిస్తారు. వేడుకల్లో పాల్గొంటారు. సాంకేతిక కోర్సుల్లో చేరే వారికి అనుకూల సమయం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): నిత్యావసరాలు, నిర్మాణం, రియల్ ఎస్టేట్ రంగాల వారికి ప్రోత్సహకరం. కుటుంబ వ్యవహారాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. సంస్మరణల్లో పాల్గొంటారు. బంధుమిత్రులతో ఇల్లు సందడిగా ఉంటుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతములతో చర్చలు, ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. పెట్టుబడులకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, ఉద్యోగాల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. అదనపు సౌకర్యాలు అందుకుంటారు. ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లకు అవకాశం ఉంది. శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): లక్ష్య సాధన కోసం కొత్త పథకాలు రూపొందిస్తారు. సమావేశాలు, బృందకార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు. ఉన్నత విద్యా విషయాల్లో ఒక నిర్ణయానికి వస్తారు. వేడుకల్లో పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల కోసం అవరసరమైన నిధులు సర్దుబాటవుతాయి. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): స్నేహానుబంధాలు బలపడతాయి. బంధుమిత్రులతో వేడుకల్లో ఉల్లాసంగా గడుపుతారు. పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. లక్ష్య సాధనకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తారు.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వైద్యం, హోటల్, పరిశ్రమలు, వ్యవసాయ రంగాల వారికి ప్రోత్సాహకరం. ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

భూదాన్‌పోచంపల్లి : భూదాన్‌పోచంపల్లిలోని మోడల్ స్కూల్, ప్రభుత్వ కళాశాలల్లోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు తుపాకుల ముత్యాలు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీలు, పాఠశాలలు ప్రారంభించి రెండు నెలలు గడుస్తున్నా ఇంతవరకు మౌలిక సదుపాయాలు కల్పించలేక పోవడం ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిదర్శనమన్నారు. సమస్యలపై విద్యార్థులంతా పోరాడాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ చౌటుప్పల్ డివిజన్ ఉపాధ్యక్షుడు బోలోజు సందీప్, మండల నాయకులు కలకొండ చంటి, మీసాల తరుణ్, మీసాల ప్రశాంత్, కొమ్ము ప్రవీణ్, సందీప్, గోవర్ధన్, ఎం.నవీన్, సాయిరాం పాల్గొన్నారు.

6న మద్దెలమ్మ బోనాల పండుగ

చౌటుప్పల్ టౌన్: చౌటుప్పల్ పట్టణంలో ఈ నెల 6న మద్దెలమ్మ బోనాల పండుగను నిర్వహిస్తున్నట్లు పద్మశాలి సంఘం అధ్యక్షుడు బడుగు యాదగిరి ఓ ప్రకటనలో తెలిపారు. మొదటి సారి నిర్వహిస్తున్న ఈ బోనాల పండుగలో పద్మశాలి వర్గీయులంతా పాల్గొనాలని ఆయన కోరారు.

టీఆర్‌ఎస్వీ గ్రామ కమిటీ ఎన్నిక

సంస్థాన్‌నారాయణపురం: మండలంలోని సర్వేల్ గ్రామంలో బుధవారం టీఆర్‌ఎస్వీ గ్రామ శాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్‌చార్జి నలపరాజు రమేష్, టీఆర్‌ఎస్ గ్రామ అధ్యక్షుడు వీరమళ్ల జంగయ్య గౌడ్, టీఆర్‌ఎస్వీ మండల అధ్యక్షుడు కడ్తాల కృష్ణ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా నలపరాజు వినయ్, ఉపాధ్యక్షుడిగా కట్టెల పృథ్వీ, శ్రీరామోజు రాజేష్, అరవింద్, ప్రధాన కార్యదర్శిగా బోయ అనిల్, సుర్వి వినోద్, కార్యదర్శిగా ఏడుకొండల నవీన్, సంయుక్త కార్యదర్శిగా వరుణ్‌తేజ్, ప్రచార కార్యదర్శిగా ఎల్లంకి నవీన్‌కుమార్, కోశాధికారిగా బోయ చందులు ఎన్నికయ్యారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలి

చౌటుప్పల్ టౌన్: పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని చౌటుప్పల్ అంబేద్కర్ ట్రస్ట్ చైర్మన్ బోయ రామచందర్ డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు బుధవారం నాటికి 10వ రోజుకు చేరాయి. ఈ దీక్షల్లో నాయకులు మేడి కరుణాకర్, చెంచల శ్రీనివాస్, దాసరి యాదయ్య, ఎర్ర శంకర్, ఊదరి యాదయ్య, ఊదరి శంకర్, ఊదరి నర్సింహ్మా, గణేష్, శ్రీనివాస్, సరేష్, నాగేశ్వర్ రావు, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి

చౌటుప్పల్ రూరల్: గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీట వేస్తున్నట్లు ఎల్లగిరి సర్పంచ్ రిక్కల సుధాకర్‌రెడ్డి తెలిపారు. ఖైతాపురంలో 8,9 వార్డుల్లో రూ. 3.40లక్షల గ్రామ పంచాయతీ నిధులతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి రాజకీయాలకు అతీతంగా సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కందగట్ల పద్మారెడ్డి, మహేష్, కందగట్ల వెంకట్‌రెడ్డి, తగరం నాగరాజు, లింగస్వామి, రాచకొండ బ్రహ్మాచారిలు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

చౌటుప్పల్, వలిగొండ, రామన్నపేట మండలాల వినియోగదారులు ఈ నెల 1 నుంచి 2వరకు బుకింగ్ చేసుకున్నా వారికి గురువారం గ్యాస్ సిలిండర్లు సరఫరా చేయబడును.

సినిమాలు

చౌటుప్పల్
అంజిరెడ్డి - గౌతమ్‌నంద
శ్రీనివాస - ఫిదా
భూదాన్‌పోచంపల్లి
సాయిరాం : గౌతమ్‌నంద

బస్ స్టేషన్ భూమి సర్వే



భూమి సర్వే చేస్తున్న ఆర్టీసీ అధికారులు

చౌటుప్పల్ టౌన్: మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్‌స్టేషన్‌కు కేటాయించిన భూమిని బుధవారం ఆర్టీసీ అధికారులు సర్వే చేశారు. వివిధ కారణాలతో కొంత మేరకు నిలిచిపోయిన ప్రహరీని పూర్తి చేసేందుకు ఆర్టీసీ ఇంజనీరింగ్ అధికారులు కొలతలు తీశారు. 1985లో దివంగత పంచాయతీ శాఖ మంత్రి ఎలిమినేటి మాధవరెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని 5ఎకరాలపైచిలుకు భూమిని ఆర్టీసీకి కేటాయించారు. ఈ భూమిలోనే 1996లో మినీ డిపోను ఏర్పాటు చేయుటకు మాధవరెడ్డి ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఆయన చనిపోవడంతో డిపో ఏర్పాటు నిలిచిపోయింది. మళ్లీ ఇదే స్థలంలో డిపో ఏర్పాటు చేయాలన్న ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ఆక్రమంలోనే భూమిని సర్వే చేసి ప్రహరీ నిర్మాణానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. సర్వే కార్యక్రమంలో నార్కట్‌పల్లి డిపో మేనేజర్ చంద్రకాంత్, డీఐ పోచ లింగయ్య, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రహరీగోడ నిర్మాణానికి సర్వే

బస్‌స్టేషన్‌కు కేటాయించిన భూమి చుట్టూ ప్రహరీ నిర్మాణానికి సర్వే చేశాం. కోర్టు కేసులతో కొంత ప్రహరీ నిర్మాణం నిలిచింది. కోర్టులో ఆర్టీసీకి అనుకూలంగా తీర్పు రావటంతో మిగిలి పోయిన నిర్మాణం పూర్తి చేయనున్నాం.

- డిపో మేనేజర్ చంద్రకాంత్

కుటుంబ పాలనలో రాష్ట్రం

● పాల్వాయి స్రవంతి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న పాల్వాయి స్రవంతి రెడ్డి

చౌటుప్పల్ టౌన్: రాష్ట్ర పరిపాలన నలుగురితో సాగుతుందని మునుగోడు కాంగ్రెస్ ఇన్‌చార్జి పాల్వాయి స్రవంతి రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మండల కేంద్రంలోని రాజీవ్ భవన్‌లో బుధవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్రంలో ఒక కుటుంబ పాలన సాగుతుందని, మంత్రులంతా అధికారాలు లేని అమాత్యులు అయ్యారని ఆమె ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అవినీతి పరాకాష్టకు చేరిందని, ప్రభుత్వ కార్యాలయాలు అవినీతి కేంద్రాలుగా మారినట్లు ప్రజలు తనకు చెప్పుకున్నారని ఆమె అన్నారు. నేరెళ్ల సంఘటన మరో కారంపూడిని గుర్తు చేస్తోందన్నారు. దళితుల రాజ్యాంగ స్వేచ్ఛను పాలకులు హరిస్తున్నారని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజల్లో టీఆర్‌ఎస్ ప్రభుత్వంపై తీవ్ర వ్యతిరేకత వస్తోందన్నారు. పీసీసీ అధ్యక్షుడి మార్పు ఉండబోదని, ఎన్నికల వరకు పీసీసీ అధ్యక్షుడిగా ఉత్తమ్ కుమార్ రెడ్డి కొనసాగుతారని ఆమె అన్నారు. ఈ సమావేశంలో చౌటుప్పల్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండు మల్లయ్య గౌడ్, మండల అధ్యక్షుడు చింతల వెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి నల్ల నరేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ చిక్క నర్సింహ, సర్పంచ్ సుర్వి నర్సింహ, నాయకులు రామచంద్రం, రాంరెడ్డి, సత్యం, ఖయ్యూమ్, జానిబాబు, పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వ్యర్థాలను పారబోస్తున్న డీసీఎం పట్టివేత

చౌటుప్పల్ రూరల్: పేపర్, ప్లాస్టిక్ వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో పారబోస్తుండగా గ్రామస్థులు పట్టుకున్నారు. వివరాల ప్రకారం... నేలపట్ల గ్రామ పంచాయతీ పరిధిలోని పాలమూరు పేపర్ మిల్లుకు చెందిన కార్టన్ అట్టపెట్టెల పేపర్, ప్లాస్టిక్ వ్యర్థాలను గత కొన్ని రోజులుగా లింగారెడ్డిగూడెం పరిధిలోని బార్గవి వెంచర్‌లో డంప్ చేస్తున్నారు. దీంతో పరిసర ప్రాంతాల్లో దుర్వాసన వెదజల్లుతుంది. ఈ విషయంపై గతంలో రైతులు అధికారులకు ఫిర్యాదు చేశారు. బుధవారం డీసీఎం వాహనంలో వ్యర్థాలను పారబోస్తుండగా లింగారెడ్డిగూడెం గ్రామస్థులు పట్టుకున్నారు. సమాచారాన్ని పోలీసులు, పీసీబీ అధికారులకు అందించారు. బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలను పారబోస్తున్న పాలమూరు పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేశారు.

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

● కెనరాబ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టీ.ఎస్ రావు

శివారెడ్డిగూడెం (భూదాన్‌పోచంపల్లి) : హరితహారంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని కెనరాబ్యాంక్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ టీ.ఎస్ రావు పిలుపునిచ్చారు. కెనరాబ్యాంక్ దత్తత గ్రామం శివారెడ్డిగూడెంలో కెనరాబ్యాంక్ పోచంపల్లి శాఖ ఆధ్వర్యంలో హరితహారంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ సార సరస్వతీబాలయ్యగౌడ్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని హరితవనంగా మార్చడానికి మొదలు పెట్టిన హరితహారాన్ని ఉద్యమంలా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో కెనరాబ్యాంక్ డీజీఎం కె.రామ్మోహన్‌రావు, లీడ్ బ్యాంక్ మేనేజర్ పి.శ్రీనివాస్, వరంగల్ డివిజన్ మేనేజర్ పోతన్, పోచంపల్లి బ్రాంచ్‌మేనేజర్ కృష్ణమోహన్, ఎంపీపీ సరస్వతీబాలయ్యగౌడ్, ఈవోఆర్‌డీ శ్రీకాంత్‌రెడ్డి, స్థానిక సర్పంచ్ పద్మ, నాయకులు పాల్గొన్నారు.

మహాజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

భూదాన్‌పోచంపల్లి : మహాజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేస్తూ ప్రజల ముందుకు సాగుదామని మహాజన పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జట్టి రవికుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రూరల్ టూరిజం సెంటర్‌లో మహాజన పార్టీ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన మహాజన పార్టీ జిల్లా విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మహాజనపార్టీ రాష్ట్ర నాయకులు కుడికాల ఆంజనేయులు, జిల్లా నాయకులు ఏనుగు బాల్‌రెడ్డి, నాగరాజు, కుమార్, శ్రీనివాస్, సుధాకర్ పాల్గొన్నారు.

వివేకానందయువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని వివేకానంద యువజన సంఘం నూతన కార్యవర్గం అధ్యక్షుడిగా చేరాల ప్రకాష్ ఏకగ్రీవంగా ఎన్నికైనారు. బుధవారం యువజన సంఘం భవనంలో జరిగిన నూతన కమిటీ ఎన్నిక జరిగింది. కమిటీ గౌరవాధ్యక్షుడిగా అంకం మురళి, ఉపాధ్యక్షుడిగా రేగొండ శ్రీశైలం, కార్యదర్శిగా ఎలగందుల శ్రీను, కోశాధికారిగా బత్తుల బాలాజీ, గౌరవ సభ్యులుగా గుణిగంటి మల్లేష్‌గౌడ్, చెక్క రాములు, పెంటయ్య, చిన్న నర్సింహ ఎన్నికయ్యారు.

సహ వికాస సమితీ గ్రామశాఖ అధ్యక్షుడిగా కిరణ్

సంస్థాన్‌నారాయణపురం: సమాచార హక్కు వికాస సమితి గ్రామ శాఖ అధ్యక్షునిగా గుడి మల్కాపురం గ్రామానికి చెందిన కురిమిద్దె కిరణ్ కుమార్‌ను గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు ఎర్రమాద కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు కట్టెల శంకర్‌లు ఉత్తర్వులు జారీ చేశారు.

ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ



ఎస్‌ఎఫ్ఐ ఆధ్వర్యంలో ర్యాలీ తీస్తున్న విద్యార్థులు

రామన్నపేట: రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో ర్యాలీనిర్వహించి స్థానిక ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా చేశారు. వివిధ సమస్యలతో కూడిన మెమోరాండాన్ని ఎంపీడీవోకు సమర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు గుండాల నరేష్, వనం ఉపేందర్, గంటెపాక శ్రీకాంత్, కూనూరు రమేష్, శివ ప్రకాష్ రెడ్డి, కూనూరు నవీన్, పృథ్వీజానీ, శివ, సిలువేరు మురళి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ కార్పోరేషన్ రుణాల గడువు పొడగింపు

వలిగొండ: ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి షెడ్యుల్ కులాల వివిధ పథకాల కింద సబ్సిడీ రుణాలు పొందే అభ్యర్థులు ఆన్‌లైన్ దరఖాస్తు గడువును ఆగస్టు 15వరకు పొడిగించినట్లు ఎంపీడీవో విజయ నాయక్ తెలిపారు.

7న 'వీవర్ జిందాబాద్ - హ్యాండ్లూమ్ వాక్'

భూదాన్‌పోచంపల్లి : చేనేత స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 7న చేనేత దినోత్సవం పురస్కరించుకుని నిర్వహించే 'వీవర్ జిందాబాద్ - హ్యాండ్లూమ్ వాక్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చేనేత స్వరాజ్య వేదిక కన్వీనర్ తడ్క కల్పన కుమారి పోరారు. బుధవారం మండల కేంద్రంలో చేనేత స్వరాజ్య వేదిక ఆధ్వర్యంలో హ్యాండ్లూమ్ వాక్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చేనేత నాయకులు తడ్క వెంకటేష్, భారత లవకుమార్, కొంగరి అంజయ్య, బోగ విష్ణు, మంగళపల్లి రమేష్, కృష్ణ, లావణ్య, బాలయ్య పాల్గొన్నారు.

హెచ్ఐవీపై నాకో అధికారి సమీక్ష

వలిగొండ: మండలకేంద్రంలో హెచ్ఐవీ, టీబీ బాధితులకు అందుతున్న సేవలను నాకో అధికారి అబ్రహం బుధవారం సమీక్షించారు. హెచ్ఐవీ,టీబీ బాధితులకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్స్ స్కీం ద్వారా సేవలు ఏ విధంగా అందుతున్నాయో బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ అధికారి డాక్టర్ వినయ్‌కుమార్, చైల్డ్ ఫండ్ ఇండియా అధికారి బి. ప్రభాకర్, ప్రాజెక్టు అధికారి మహేష్, నల్లగొండ జిల్లా అధికారి సయ్యద్ సజ్జత్ అలీ, రామన్నపేట క్లస్టర్ లింక్ వర్కర్ జి.భాస్కర్ పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

భూదాన్‌పోచంపల్లి : మండల కేంద్రంలోని ఎస్సీ బాలికల వసతి గృహం సమస్యల నిలయంగా మారిందని, వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీపీఎం మండల కార్యదర్శి బొక్క సత్తిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక బాలికల హాస్టల్‌లో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలిక వసతిగృహం నిర్వహణ అస్తవ్యస్తంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి బొక్క సత్తిరెడ్డితోపాటు మండల నాయకులు వెంకటేష్, బాల్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, బాల్‌నర్సింహ, విజయ, కమలమ్మ పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన

రామన్నపేట: మండలంలోని ఇంద్రపాలనగరం గ్రామంలో వడ్డెర కులస్థుల కులదైవమైన ఈదమ్మ తల్లి ఆలయ పునఃనిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే వేముల వీరేశం, గ్రామ సర్పంచ్ పూస బాల నర్సింహ కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. రూ.10లక్షల వ్యయంతో నిర్మాణం చేపడుతున్న ఆలయ బాధ్యతలు బోదాసు వెంకటేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పూస బాల కిషన్, మల్లేశం, సత్యనారాయణ, మురళి, పద్మయ్య తదితరులు పాల్గొన్నారు.



బంగారం మార్కెట్‌కు.. శ్రావణ శోభ

- రేపు వరలక్ష్మీ వ్రతం
- వ్రతాలు ఆచరించనున్న మహిళలు
- బంగారు కాసులకు డిమాండ్
- లక్ష్మీదేవి రూపులు సిద్ధం



(నిడమనూరు)

శ్రావణమాసంలో వచ్చే పర్వదినాల్లో వరలక్ష్మీ వ్రతం ఎంతో ముఖ్యమైంది. మహిళల నోములకు అత్యంత ముఖ్యమైన నెలల్లో శ్రావణ మాసం ప్రథమం. ఈ మాసంలో ఎక్కువగా పూజలు, లక్ష్మీదేవి వ్రతాలు చేస్తుంటారు. శ్రావణంలో వరలక్ష్మీ వ్రతానికి ఎంతో ప్రత్యేకత ఉంది. భక్తిశ్రద్ధలతో వ్రతాలు చేస్తే లక్ష్మీదేవి అమ్మవారు కరుణిస్తారని ప్రతిఒక్కరి నమ్మకం. దీంతో మహిళలు ఈ మాసంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తుంటారు. దీంతో మార్కెట్‌కు పండుగ శోభ వచ్చింది. మార్కెట్‌లో శ్రావణ మాసం సందడి జోరుగా కనిపిస్తోంది. ముఖ్యంగా శ్రావణ రెండో శుక్రవారం ఎంతో ప్రాధాన్యం సంతరించుకుంది. వరలక్ష్మీ వ్రతంలో మహిళలు బంగారు లక్ష్మీకాసులతో (రూపులు) అమ్మవారిని పూజించడం ఆనవాయితీగా వస్తోంది. కనీసం చిన్న బంగారు కాసుతోనైనా పూజిస్తే అమ్మవారి కరుణా కటాక్షాలు కలిగి ఇంటా సిరులు కురుస్తాయని వారి ప్రగాఢ విశ్వాసం. దీంతో బంగారుకాసులు కొనేందుకు మహిళలు ఎంతో ఆసక్తి చూపుతుంటారు. ఈ నేపథ్యంలో అమ్మవారి బంగారుకాసులకు ఈమాసంలో ఎంతో డిమాండ్ ఉంటుంది. శ్రావణమాసంలో బంగారు దుకాణాలు మహిళలతో కళకళలాడుతున్నాయి. దీంతో బంగారం మార్కెట్ కొత్త కళను సంతరించుకుంటోంది. శ్రావణ రెండో శుక్రవారం సమీపించడంతో వినియోగదారులు ముందుగానే ఆర్డర్లు ఇచ్చి మరీ బంగారుకాసులు తయారు చేయించుకుంటున్నారు. వ్యాపారులు సైతం అన్నివర్గాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా వివిధ సైజుల్లో రకరకాల అమ్మవారి రూపులు తయారు చేస్తున్నారు. రూ.1000నుంచి రూ.3వేల వరకు ఇవి లభిస్తున్నాయి. ఈ మాసంలో రెండు, మూడో శుక్రవారాలకు ముందు ఇవి ఎక్కువగా అమ్ముడవుతుంటాయి. ఎక్కువమంది మహిళలు శ్రావణ రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతాలు ఆచరిస్తుంటారు. రెండో శుక్రవారం వీలుకాని పక్షంలో కొందరు మూడో శుక్రవారం కూడా వ్రతం చేస్తుంటారు. ప్రస్తుతం మార్కెట్‌లో 10గ్రాముల బంగారం ధర రూ.29వేల పైచిలుకు ఉంది. అంటే కనీసం ఒక గ్రాము బంగారంతో లక్ష్మీదేవి రూ పు చేయించాలంటే సుమారు రూ.3వేలు అవుతుంది. గతేడాది కంటే ఈ ఏడాది బంగారం ధర తులానికి రూ.వెయ్యి తక్కువగానే ఉంది. బంగారు కాసుల్లో నాణ్యత కోరుకునే వారు కేడీఎంతో చేయించుకుంటే మంచిదని బంగారం వర్తకులు చెబుతున్నారు. ఒకవేళ ఎప్పుడైనా తిరిగి వాటిని అమ్మినా ఇంచుమించు అదే ధర వస్తుందని అంటున్నారు. బంగారు రూపుల్లో నాణ్యతతోపాటు తూకం కూడా జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని మహిళలకు సూచిస్తున్నారు. పైపూత పూసిన రూపులు కాకుండా నాణ్యమైన బంగారు రూపులు కొనుగోలు చేయడం మంచిదంటున్నారు.

అందుబాటులో బంగారుకాసులు



శ్రావణమాసం సీజన్ కావడంతో వరలక్ష్మీ వ్రతాలకోసం వినియోగదారులకు అమ్మవారి బంగారుకాసులు అందుబాటులో ఉన్నాయి. వివిధ రకాల సైజుల్లో తయారుచేసి విక్రయిస్తున్నాం.

విశ్వనాథుల రమేష్, జ్యూయలరీ షాపు, నిడమనూరు.

శుభం జరుగుతుంది



శ్రావణమాసం శుభకరమైంది. ఈమాసంలో వరలక్ష్మీ వ్రతం జరుపుకుంటే కుటుంబానికి శుభం జరుగుతుంది. నియమ నిష్టలతో వ్రతం చేస్తే యశస్సు, సౌభాగ్యం పెరగడంతోపాటు అమ్మవారు కరుణించి ఇంటా సిరులు కురిపిస్తుంది.

లక్ష్మీనర్సయ్య శర్మ, జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు.



(కలెక్టరేట్, సూర్యాపేట)



లేడి పిల్లల్లాంటి చిన్నారులు వాళ్లు.. దేశానికి రేపటి పౌరులు ఈ బాలలు.. భవిష్యత్ భారతానికి వీరే పునాదులు.. చిట్టి పొట్టి అడుగులు వేసుకుంటూ.. మారాం చేసుకుంటూ పాఠశాలకు వెళ్లే పిల్లల నుంచి పబ్లిక్ పరీక్షలు రాసే పదో తరగతి టీనేజర్ల వరకు ఇప్పుడు వెన్ను నొప్పితో బాధపడుతున్నవారే. చిన్న వయసులోనే అధిక పుస్తకాల రూపంలో వారిపై పెద్ద బరువులు పెడుతుంటే.. దేశానికి దిక్సూచిలా నిలవాల్సిన చిన్నారులు వెన్ను సమస్య, భుజాల నొప్పితో బాధపడుతున్నారు. బండెడు పుస్తకాలను బస్తాల్లాంటి బ్యాగ్‌లతో మోస్తున్న పసివాళ్లు పనివాళ్లుగా కనిపిస్తున్నారు. దీనిపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ పుస్తకాల మోతపై పాఠశాల యాజమాన్యాల దృక్పథం మారాలని, బరువు తగ్గించేందుకు కృషి చేయాలని పలువురు సూచిస్తున్నారు. ఈ వ్యవహారంపై విద్యాశాఖ అధికారులు కూడా శ్రద్ధ పెట్టి చిన్నారులపై భారం తగ్గించాలని వారు కోరుతున్నారు.

- విద్యార్థులకు తప్పని పుస్తకాల భారం
- ఆరోగ్య సమస్యలతో చిన్నారుల అవస్థలు
- ఆదేశాలు పట్టించుకోని ప్రైవేట్ విద్యాసంస్థలు
- స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం
- పక్కాగా అమలు చేయని విద్యాశాఖ

పుస్తకాల మోత.. వెన్నుకు వాత

చదువు బరువెక్కుతోంది. బాల్యంపై మోయలేని పెనుభారం పడుతోంది. బండెడు పుస్తకాలు మోయలేక పసిప్రాయం బావురుమంటోంది. లాభాపేక్షతో పలు ప్రైవేటు పాఠశాలల పుస్తకాలు మోత మోపిస్తున్నాయి. చట్టాలన్నీ చట్టుబండలవుతండటంతో లేతవయస్సులో వెన్నుపూస వంగిపోతోంది. దీంతో చిన్నారులు విలవిల్లాడుతున్నారు. నిత్యం 25నుంచి 40వరకు పాఠ్య, నోట్ పుస్తకాలు మోయలేక అల్లాడిపోతున్నారు. ఇవికాక లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్ అదనంగా ఉండనే ఉన్నాయి. నిబంధనలు అమలుకు నోచుకోకపోవడంతో తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. వయస్సుకు మించిన భారంమోస్తే భవిష్యత్‌లో అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని వైద్యులు చెబుతున్నారు. దీంతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల పుస్తకాల బరువు తగ్గించాలని స్పష్టమైన మార్గదర్శకాలు జారీచేసింది. కానీ అట్టి ఆదేశాలను విద్యాశాఖాధికారులు అమలు చేయడం లేదు.



కట్టడి చేస్తేనే..

పిల్లల శరీర బరువులో బ్యాగ్ బరువు 10 శాతానికి మించకూడదు. అంతకంటే బరువు ఎక్కువగా ఉంటే ఎముకలు, వెన్నుపూసకు సంబంధించిన సమస్యలు ఎదుర్కొంటారు. 18 ఏళ్ల వరకు ఎముకలు వృద్ధి చెందుతాయి. ఆ వయసులోపు ఎక్కువ బరువు మోస్తే అది పిల్లల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపుతుంది.


నిబంధనలకు తూట్లు

ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు లాభాపేక్షతో అవసరం లేని పుస్తకాలు, నోట్ బుక్స్ కొనమంటున్నారు. పలు పబ్లికేషన్లు రూపొందించిన పుస్తకాలు చేసే విధంగా విద్యార్థుల తల్లిదండ్రులకు సూచిస్తున్నారు. ఎల్‌కేజీ విద్యార్థికి ఆరునుంచి 10 పాఠ్యపుస్తకాలకు తోడు నోట్‌బుక్స్ తీసుకోవాల్సి వస్తుంది. వాటికి తోడు లంచ్‌బాక్స్, వాటర్ బాటిల్ ఉంటున్నాయి. అన్ని కలిపి నాలుగు నుంచి ఆరు కిలోల బరువు ఉంటున్నాయి.



కొన్ని జాగ్రత్తలు...

- బ్యాగులో రెండువైపులా పుస్తకాలు సమానంగా ఉండాలి.
- చిన్నచిన్న పుస్తకాలను బ్యాగ్ ముందు వరుసలో పెట్టుకోవాలి.
- లావు, గట్టిగా ఉండే పుస్తకాలను వీపునకు తగిలేలా బ్యాగ్‌లో అమర్చుకోవాలి. ఎక్కువ బరువు ఉన్న బ్యాగ్‌ను ఒక చేతితో, తక్కువ బరువు ఉన్న టిఫిన్ బాక్స్‌ను మరో చేతితో పట్టుకోకూడదు.
- బ్యాగ్ తగిలించుకున్నాక నిటారుగా నడవాలి.
- ఒక్క చేత్తో బ్యాగ్‌ను లేపవద్దు, ఒకే చేతితో పట్టుకుని నడవొద్దు.
- పుస్తకాల బ్యాగుతో వంగి నడవొద్దు.
- కూర్చున్నప్పుడే బ్యాగును భుజానికి తగిలించుకుని లేవాలి.
- అధిక బరువుతో మెట్లు ఎక్కేటప్పుడు క్రమ పద్ధతిలో ఎక్కాలి
- 20కిలోల బరువున్న పిల్లలకు రెండు కిలోల బరువున్న బ్యాగ్‌లే ఉండేలా చూడాలి.



అనారోగ్యంపాలు..

పిల్లలు స్థాయికి మించి బరువు మోస్తుండటంతో వారు అనారోగ్యాల బారిన పడుతున్నారు. లేత వయసులో భారం పడుతుంది. దీంతో వారి వెన్నుపూసపై తీవ్ర ప్రభావం చూపుతుంది. చిన్నతనంలోనే వెన్నుపూసలపై భారం పడితే భవిష్యత్‌లో మరింత తీవ్ర ప్రభావం చూపే అవకాశాలు లేకపోలేదు. పిల్లలు చిన్నతనంలోనే వంగిపోవడం కనబడుతుంది.

తల్లిదండ్రులకు తప్పని తిప్పలు

విద్యార్థుల చదువుల విషయంలో తల్లిదండ్రులకు తిప్పలు తప్పడంలేదు. విద్యార్థుల పుస్తకాల బరువు ఎక్కువగా ఉండటంతో విద్యార్థులు మోయలేకపోతున్నారు. దీంతో చేసేది లేక విద్యార్థుల బ్యాగులను వారి తల్లిదండ్రులు మోయాల్సి వస్తుంది.

నిర్లక్ష్యం చేస్తే.. ఇక అంతే సంగతి

చిన్న పిల్లల్లో ఎముకలు అరగడం, జీవనశైలి వ్యాధులు ఉండవు. అందువల్ల పిల్లలు నడుము నొప్పి అని చెబితే తల్లిదండ్రులు ని ర్లక్ష్యం చేయకుండా వైద్యనిపుణుడిని సంప్రదించాలి. నడుంనొప్పి వెన్నెముకపై ఏర్పడిన ఒత్తి డి కారణంగా రావచ్చు. పిల్లల వెన్నుపూసపై ఒత్తిడి ఉందో లేదో సులువుగా తెలుసుకోవచ్చు. పిల్లలను కాళ్లు రెండు దగ్గరగా పెట్టించి పాదాలను చేతులతో తాకమనాలి.పిల్లలు ఇలా ముం దుకు వంగినపుడు భుజాలు రెండు సమానంగా ఉంటే వెన్నుపై ఒత్తిడి లేదని, భుజాలు పైకి కిందకు తేడాగా కనిపిస్తే ఒత్తిడి ఏర్పడినట్లు గ్రహించాలని వైద్యులు చెబుతున్నారు.

ప్రభుత్వ ఆదేశాలను పట్టించుకోని విద్యాసంస్థలు



విద్యార్థుల పుస్తకాల బరువును తగ్గించాలని ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసింది. కానీ ఆ ఆదేశాలను మాత్రం ప్రైవేటు విద్యాసంస్థలు పట్టించుకోవడంలేదు. మార్గదర్శకాలు జారీ చేసిన ప్రభుత్వం వాటిని పక్కాగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రకటించలేదు. దీంతో బ్యాగులు బరువు తగ్గడంలేదు. కనీసం విద్యాశాఖాధికారులు అయినా ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాలను అమలు చేసేందుకు చర్యలు చేపట్టడం లేదు. బ్యాగుల బరువు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపడతారన్న అంశంలో స్పష్టమైన విధానం ప్రకటించలేదు. బ్యాగుల బరువును విద్యాసంస్థలు తగ్గించేందుకు ఎలాంటి చర్యలు చేపట్టాయి అనే అంశాలను పరిశీలించేందుకు జిల్లాస్థాయి అధికారులు, డీఈవోలు తనిఖీలు చేయాలంటూ ఆదేశాలు ఇచ్చి వదిలేసింది. నిబంధనలు అతిక్రమించే పాఠశాలల గుర్తింపును రద్దు చేయడమా, క్రిమినల్ కేసులు పెట్టడమా లాంటి విషయాలపై ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొనలేదు. దీంతో ప్రభుత్వం జారీ చేసిన ఆదేశాలు అమలు జరిగేలా కనబడటం లేదు.





ఈ బెల్టు బ్యాగులు మంచిది


బెల్టులు ఉన్న బ్యాగులు వాడడం ఉత్తమం. పుస్తకాల సైజును బట్టి బ్యాగ్‌ను ఎంచుకోవాలి. రెండు భుజాలకు, నడుముకు పెట్టుకునే బెల్టు ఉన్న బ్యాగ్‌ను ఎంపిక చేసుకోవాలి. బ్యాగ్‌లకు ఉండే బెల్టులను రెండు భుజాలకు వేసుకుని నడవాలి. బ్యాగ్ కిందివైపు ఉండే బెల్టును నడుముకు కట్టుకోవాలి.

1,277 పాఠశాలలు



జిల్లాలో 1,277 పాఠశాలలు


సూర్యాపేట జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మొత్తం 1,277 ఉన్నాయి. అందులో ప్రభుత్వ పాఠశాలలు 1002 ఉండగా ప్రైవేటు పాఠశాలలు 275 ఉన్నాయి. ఈ పాఠశాలల్లో విద్యార్థులు 1.50లక్షల మంది వివిధ తరగతుల్లో విద్యనభ్యసిస్తుండగా, కేవలం ప్రైవేట్ పాఠశాలల్లో సుమారు 60వేల మంది చదువుతున్నారు.





సమయానుకూలంగా..

పిల్లల తల్లిదండ్రులు, పాఠశాల యాజమాన్యాలు కలిసి పుస్తకాల బరువుపై దృష్టి సారించాలి. అన్ని పుస్తకాలు ఒకేసారి కాకుండా ఏ రోజు ఏ పుస్తకాలు అవసరమో వాటిని టైమ్ టేబుల్ ప్రకారం తెచ్చుకొనేలా ఏర్పాట్లు చేయాలి. కొన్ని పుస్తకాలు ర్యాక్‌లో, ఇంకొన్ని పుస్తకాలు పిల్లల ఇంటికి తీసుకెళ్లే ఏర్పాట్లు చేయడం మంచిది.



బ్యాగుల బరువు.. ఉండాల్సిన నిబంధనలు

విద్యాసంస్థల్లో విద్యార్థుల పాఠ్యపుస్తకాలు, నోట్ పుస్తకాలు, వాటర్ బాటిల్‌తోపాటు ఇతర వస్తువులు కలిపి ఏ తరగతిలో విద్యార్థికి ఎంత బరువు ఉండాలో ప్రభుత్వం నిబంధనలు జారీ చేసింది. ప్రైవేట్ పాఠశాలల్లో ఒకటో తరగతి విద్యార్థి బ్యాగు బరువు 5నుంచి 7 కిలోల వరకు ఉంటుంది. రెండో తరగతి విద్యార్థి బ్యాగు బరువు 9 కిలోలు, 5వ తరగతి విద్యార్థి బ్యాగు బరువు 10కిలోలు, 7వ తరగతి విద్యార్థి బ్యాగు బరువు 12కిలోలు ఉంటుంది. పదో తరగతి విద్యార్థి బ్యాగు బరువు 17 కిలోల వరకు ఉంటుంది. దీంతో ప్రభుత్వం పుస్తకాలు, బ్యాగుతో సహా ఒకటి, రెండు తరగతుల విద్యార్థుల బ్యాగుల బరువు 1.5 కిలోలు, 3నుంచి 5 తరగతుల విద్యార్థుల బ్యాగుల బరువు మూడు కిలోలు, 6వ, 7వ తరగతుల విద్యార్థుల బ్యాగుల బరువు నాలుగు కిలోలు, 8, 9 తరగతుల బ్యాగుల బరువు 4.5 కిలోలు, 10వ తరగతిలో బ్యాగుల బరువు 5 కిలోలు మాత్రమే ఉండాలని నిబంధనలు విడుదల చేసింది.

ఒకవైపుతోనే ఇబ్బందులు

బ్యాగుల బరువే కాదు వాటిని వేసుకొనే విధానం వల్ల కూడా పిల్లలు ఆరోగ్య సమస్యల బారిన పడతారు. భుజానికి ఒక వైపు బ్యాగ్ వేసుకోవడం వల్ల కూడా సమస్యలు తప్పవు. పుస్తకాల బ్యాగ్ బరువు అధికంగా ఉంటే పిల్లల మెడ, వెన్ను, భుజం నొపులు వేధిస్తాయి. వెన్నెముకను వంకరగా మార్చే స్కోలియోసిస్ వంటి సమస్య ఉత్పన్నం కావచ్చు. భుజాలు, తుంటి ప్రాంతాలు రెండు సమానంగా లేకపోతే ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువ. దీని వల్ల పిల్లలు క్రమంగా వంగిపోతుంటారు. బరువు బ్యాగులు వేసుకుని వంగి నడవడం వల్ల భవిష్యత్తులో వీరు గూని బారిన పడే ప్రమాదం పొంచి ఉంటుంది.







‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానం ఎవరిది?



ఎస్.మహిపాల్ రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

1. ‘మ్యాన్ బుకర్ ప్రైజ్-2017’ ఎంపిక జాబితాలో నిలిచిన భారత రచయిత్రి అరుంధతిరాయ్ రచించిన పుస్తకం?
ఎ) ద షేప్ ఆఫ్ ద బీస్ట్
బి) ద చెక్‌బుక్ అండ్ ద క్రుయిజ్ మిస్సైల్
సి) ద మినిస్ట్రి ఆఫ్ అట్ మోస్ట్ హ్యాపీనెస్
డి) బ్రోకెన్ రిపబ్లిక్

2. ప్రధాని రేడియో ప్రసంగాలను పొందుపరుస్తూ ఇటీవల వెలువడిన ‘మన్ కి బాత్ ఎ సోషల్ రెవల్యూషన్ ఆన్ రేడియో’ను రచించింది?
ఎ) ఎన్.సి.ఉల్లేఖ్ బి) ఎ.సూర్యప్రకాశ్
సి) కె.సి.మాథుర్ డి) రాజేష్ జైన్

3. మానవ అక్రమ రవాణ వ్యతిరేక దినోత్సవం?
ఎ) ఆగస్టు 2 బి) జూలై 30
సి) జూలై 25 డి) ఆగస్టు 8

4. డిఆర్‌డిఒ రూపొందించిన తొలి స్వదేశీ మానవరహిత యుద్ధ ట్యాంక్?



ఎ) వైజయంతి
బి) మిథుల
సి) మంత్ర
డి) ఫారత్

5. డిఆర్‌డిఒకు సంబంధించి సరైనది?
ఎ) డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్
బి) స్థాపన - 1958 సి) డైరెక్టర్ - క్రిస్టోఫర్
డి) పైవన్నీ

6. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషుల విభాగంలో అత్యుత్తమంగా 8వ ర్యాంక్ ఎవరిది?
ఎ) సాయిప్రణీత్ బి) పారుపల్లి కశ్యప్
సి) కిదాంబి శ్రీకాంత్ డి) అజయ్ జయరాం

7. ప్రపంచ బ్యాడ్మింటన్ సంఘం ఇటీవల ప్రకటించిన మహిళల ర్యాంకింగ్స్‌లో అత్యుత్తమంగా 5వ ర్యాంక్ పొందినది?
ఎ) సైనా నెహ్వాల్ బి) సయాలి గోఖలే
సి) పి.వి.సింధు డి) గుత్తా జ్వాలా

8. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో వందేమాతరం తప్పనిసరిగా ఆలపించాలని ఇటీవల ఏ హైకోర్టు తీర్పునిచ్చింది?
ఎ) మద్రాస్ హైకోర్టు బి) అలహాబాద్ హైకోర్టు
సి) కేరళ హైకోర్టు డి) ముంబై హైకోర్టు

9. ఆసియా నోబెల్‌గా పరిగణించే రామన్ మెగసెసె అవార్డుకు సంబంధించిన సరైనది?
ఎ) 1958 నుంచి ప్రదానం బి) విభాగాలు - 6
సి) తొలి భారత గ్రహీత - ఆచార్య వినోబా భావే (1958) డి) పైవన్నీ

10. అండర్ 19 ఆసియా ఫుట్‌బాల్ చాంపియన్‌షిప్ పోటీలకు 2018లో ఆతిథ్యం ఇస్తున్న దేశం?
ఎ) ఇండోనేషియా బి) ఇండియా
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

11. ఇటీవల మరణించిన ఎన్.ధరంసింగ్ ఏ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పనిచేశారు?
ఎ) పంజాబ్ బి) హర్యానా సి) కర్ణాటక డి) మహారాష్ట్ర

12. దేశంలోనే తొలిసారిగా ‘ఆన్ గో’ అనే మొబైల్ ఆధారిత టికెట్ వ్యవస్థను ప్రవేశపెట్టిన మెట్రో రైలు?
ఎ) కోల్‌కతా మెట్రో బి) ఢిల్లీ మెట్రో
సి) బెంగళూరు మెట్రో డి) ముంబై మెట్రో

13. నేషనల్ సెంటర్ ఫర్ సిస్మోలజి ఇటీవల 'India Quake' అనే మొబైల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. సిస్మోలసిజి అంటే?
ఎ) భూకంపాల అధ్యయన శాస్త్రం
బి) మృత్తిక అధ్యయన శాస్త్రం
సి) వాతావరణ అధ్యయన శాస్త్రం
డి) జనాభా అధ్యయన శాస్త్రం

14. ప్రపంచ హెపటైటిస్ దినోత్సవం?
ఎ) జూలై 29 బి) జూలై 30
సి) జూలై 28 డి) ఆగస్టు 7

15. ఆసియాభివృద్ధి బ్యాంక్ గవర్నర్స్ బోర్డుకు భారత తరఫున ఇటీవల ఎవరు నామినేట్ అయ్యారు?
ఎ) శక్తికాంత్ దాస్
బి) సుభాష్ చంద్రగార్గ్
సి) అమితాబ్ కాంత్
డి) అరవింద్ సుబ్రమణియం

16. ఆసియాభివృద్ధి బ్యాంక్‌కు సంబంధించి సరైనది?
ఎ) స్థాపన - 1966
బి) ప్రధాన కార్యాలయం - మనీలా (ఫిలిప్పీన్స్)
సి) సభ్య దేశాలు - 67
డి) పైవన్నీ

17. కార్గిల్ విజయానికి గుర్తుగా జూలై 26న విజయ్‌దివస్‌గా నిర్వహిస్తారు. అయితే కార్గిల్ విజయం కోసం సైన్యం చేపట్టిన కార్యక్రమం?
ఎ) ఆపరేషన్ పరాక్రమ్ బి) ఆపరేషన్ విజయ్
సి) ఆపరేషన్ రాహత్
డి) ఆపరేషన్ సంకటమోచన్

18. బెంగాల్ ప్రభుత్వం అందించే ‘మహానాయక్ సమ్మాన్-2017’ అవార్డు గ్రహీత?
ఎ) శరద్ పవార్ బి) విరాట్ కోహ్లి
సి) శకుంతల బారువ డి) లతా మంగేష్కర్

19. ‘ప్రపంచ బాక్సింగ్ చాంపియన్‌షిప్-2021’కి ఆతిథ్యం ఇవ్వనున్న దేశం?
ఎ) క్యూబా బి) ఇండియా సి) మంగోలియా డి) టర్కీ

జికె అండ్ కరెంట్ అఫైర్స్

20. దేశంలోనే తొలిసారిగా ప్రైవేటు రంగ సంస్థ రిలయన్స్ నిర్మించిన గస్తీ నౌకలు?
ఎ) భారతి, కోకిల బి) శచి, శృతి
సి) భారతి, సింధు డి) సింధు, సాగరిక

21. 'CANDI' అనే పేరుతో బెంగళూరు కేంద్రంగా తొలి డిజిటల్ బ్యాంకింగ్ శాఖను ప్రారంభించింది?
ఎ) బ్యాంక్ ఆఫ్ ఇండియా బి) కర్ణాటక బ్యాంక్
సి) కెనరా బ్యాంక్ డి) ఇండియన్ బ్యాంక్

22. కాంబోడియాలోని ఆంగ్‌కోర్‌వాట్ వంటి సాంస్కృతిక కేంద్రాల పరిరక్షణకు చేసిన కృషికి 2017లో ‘రామన్ మెగసెసె’ అవార్డు పొందింది?
ఎ) గిత్సె షణ్ముగం(శ్రీలంక)
బి) టోనిటో(సింగపూర్)
సి) లిలియ లె డిమ(ఫిలిప్పీన్స్)
డి) యొషియాకి ఇషిజావ(జపాన్)

23. యాక్సిస్ బ్యాంక్ మేనేజింగ్ డైరెక్టర్‌గా తిరిగి నియామకమైనవారు?



ఎ) పి.ఎస్.జయకుమార్
బి) దీనబంధు మహాపాత్ర
సి) జైకుమార్ నర్గ్
డి) శిఖాశర్మ

24. తీర ప్రాంత ప్రజలు, వర్గాలకు అన్ని రకాల సమాచారం, సలహాలు అందించడానికి కేంద్రం ప్రారంభించిన సాఫ్ట్‌వేర్ ప్రాజెక్టు?
ఎ) సేతు సముద్రం బి) సాగరవాసి
సి) సాగరిక డి) సాగర సహాయ్

25. సైకిల్ వినియోగాన్ని ప్రోత్సహించేందుకు ప్రత్యేక ట్రాక్‌ల నిర్మాణానికి పైలెట్ ప్రాజెక్టును ప్రారంభించిన రాష్ట్రం?
ఎ) కర్ణాటక బి) మహారాష్ట్ర
సి) ఆంధ్రప్రదేశ్ డి) త్రిపుర

26. ఇటీవల మండే స్వభావం గల ఐస్(మిథేన్ హైడ్రేట్) నుంచి విజయవంతంగా సహజ వాయువును వేరు చేసిన దేశం?
ఎ) జపాన్ బి) కెనడా సి) రష్యా డి) చైనా

27. పనామ పత్రాల లీకేజీ నేపథ్యంలో పదవి కోల్పోయిన పాక్ ప్రధాని నవాజ్ షరీఫ్ ఏ పార్టీకి చెందినవాడు?
ఎ) పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ
బి) తెహ్రిక్-ఎ-ఇన్సాఫ్
సి) పాకిస్థాన్ ముస్లిం లీగ్
డి) అవామి నేషనల్ పార్టీ

28. 2017 జూలై 27న ట్రాన్స్ జెండర్లు మిలటరీలో పనిచేయడానికి అనర్హులుగా ప్రకటించిన దేశం?
ఎ) ఫ్రాన్స్ బి) నైజీరియా
సి) అమెరికా డి) బొలీవియా

29. దేశ అత్యున్నత న్యాయమూర్తులను ఏ ఇతర సంస్థలతో సంప్రదించకుండానే నియమించే అధికారం అధ్యక్షుడికి అప్పగిస్తూ రాజ్యాంగాన్ని సవరించిన దేశం?
ఎ) బొలీవియా బి) జింబాబ్వే
సి) ఫిలిప్పీన్స్ డి) సింగపూర్

30. ప్రపంచ బ్యాంక్, ప్రపంచ ద్రవ్యనిధి సంస్థల నుంచి పూర్తిగా విముక్తి పొందినట్లు ప్రకటించిన దేశం?
ఎ) కొలంబియా బి) సోమాలియా
సి) సిరియా డి) బొలీవియా

31. 2017 జూలై 27న ‘సిమోర్గ్’ అనే ఉపగ్రహ ఆధారిత రాకెట్‌ను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టిన దేశం?
ఎ) ఉత్తర కొరియా బి) ఇరాన్
సి) పాలస్తీన డి) ఇజ్రాయెల్

32. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2017 ఆగస్టు 1 నుంచి సెప్టెంబరు 8 వరకు ఏ వ్యాధుల కోసం ప్రత్యేక టీకా కార్యక్రమాన్ని నిర్వహిస్తుంది?
ఎ) తట్టు, రూబెల్లా బి) తట్టు, హెపటైటిస్
సి) రుబెల్లా, పోలియో డి) తట్టు, టెటానస్

33. హంగేరియన్ ఫార్ములా వన్ గ్రాండ్‌ప్రి-2017 విజేత?
ఎ) లూయిస్ హామిల్టన్ బి) రైకోనిన్
సి) సెబాస్టియన్ వెటెల్ డి) బొట్టాస్

34. ప్రపంచంలోనే అతి పొడవైన పాదచారుల వంతెనను ఇటీవల ప్రారంభించిన దేశం?
ఎ) ఇండియా బి) చైనా సి) స్విట్జర్లాండ్ డి) జర్మనీ

35. ఇటీవల చైనాలోని ఫుజియల్ ప్రావిన్స్‌లో విధ్వంసం సృష్టించిన టైఫూన్?
ఎ) హైటాంగ్ బి) నొమురా
సి) తుయుయు డి) ఇయాంగ్

36. ‘ఫోర్బ్స్’ ప్రపంచ ధనవంతుల జాబితాలో తొలిస్థానంలో ఎవరిది?



ఎ) బిల్‌గేట్స్(మైక్రోసాఫ్ట్)
బి) జెఫ్ బెజోస్ (అమెజాన్)
సి) వారన్ బఫెట్ (వాల్‌మార్ట్)
డి) అజీం ప్రేమ్‌జీ(విప్రో)

37. ఆహార పదార్థాలు, పానియాల్లో ద్రవ నైట్రోజన్ కలపడంపై నిషేధం విధించిన రాష్ట్రం?
ఎ) గుజరాత్ బి) హర్యానా
సి) రాజస్థాన్ డి) ఉత్తరప్రదేశ్

38. ప్రపంచంలోనే 100 శాతం ‘గ్రీన్ రైల్వే’గా ఇటీవల గుర్తింపు పొందినది?
ఎ) చెన్నై మెట్రో రైల్వే
బి) బెంగళూరు మెట్రో రైల్వే
సి) కోల్‌కత మెట్రో రైల్వే డి) ఢిల్లీ మెట్రో రైల్వే

39. 2017 జూలై 27, 28 తేదీల్లో బ్రిక్స్ దేశాల జాతీయ భద్రత సలహాదారుల సమావేశాన్ని నిర్వహించిన నగరం?
ఎ) సోచి(రష్యా) బి) ఫోర్టలెజా(బ్రెజిల్)
సి) బీజింగ్(చైనా) డి) డర్బన్(దక్షిణాఫ్రికా)

40. ‘హంబంటోటా’ పోర్టులో 70 శాతం వాటాను ఏ దేశానికి విక్రయిస్తూ శ్రీలంక నిర్ణయించింది?
ఎ) ఫిలిప్పీన్ బి) ఇండియా సి) జపాన్ డి) చైనా

సమాధానాలు

1) సి	7) సి	13) ఎ	20) బి	27) సి	34) సి
2) డి	8) ఎ	14) డి	21) సి	28) సి	35) ఎ
3) బి	9) డి	15) బి	22) డి	29) బి	36) బి
4) సి	10) ఎ	16) డి	23) డి	30) డి	37) బి
5) డి	11) సి	17) బి	24) బి	31) బి	38) డి
6) సి	12) డి	18) సి	25) బి	32) ఎ	39) సి
		19) బి	26) డి	33) సి	40) డి

ఉద్యోగాలు

సింగరేణి కాలరీస్

కొత్తగూడెంలోని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్- **బదిలీ వర్కర్ కేటగిరీ 1 (అండర్ గ్రౌండ్)** పోస్టుల భర్తీకోసం షెడ్యూల్డ్ తెగలకు చెందిన పురుషుల నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులను తెలంగాణ రాష్ట్రానికి ప్రత్యేకించారు.
మొత్తం ఖాళీలు: 665
అర్హత: పదోతరగతి లేదా తత్సమాన పరీక్ష ఉత్తీర్ణులై ఉండాలి.
వయసు: ఈ ఏడాది జనవరి 1 నాటికి 18 నుంచి 45 ఏళ్ల మధ్య ఉండాలి.
ఎంపిక: పదోతరగతి స్థాయిలో నిర్వహించే రాత పరీక్ష ద్వారా
మాధ్యమం: తెలుగు
వేతనం: రోజుకి రూ.604.33
ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం: ఆగస్టు 7 నుంచి
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 12
చిరునామా: జి. ఎం(పర్సనల్), ద సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్, రిక్రూట్‌మెంట్ సెల్, కొత్తగూడెం కాలరీస్ - 507101, భద్రాద్రి కొత్తగూడెం, జిల్లా, తెలంగాణ.
వెబ్‌సైట్: www.scclmines.com

ఇండియన్ నేవీ

కేరళ ఎజిమలాలోని ఇండియన్ నేవీ- ఎగ్జిక్యూటివ్& టెక్నికల్ బ్రాంచ్‌ల్లో షార్ట్ సర్వీస్ కమిషన్ ఆఫీసర్స్, నేవల్ ఆర్మమెంట్ ఇన్‌స్పెక్టరేట్ కేడర్‌లో పర్మనెంట్ కమిషన్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకోసం ఇంజనీర్స్ నుంచి దరఖాస్తులు కోరుతోంది. ఈ పోస్టులకు సంబంధించిన కోర్సు 2018 జూన్ నుంచి ప్రారంభమవుతుంది.
